సంపుటం 12 సంచిక 13

స్థాపితం 1925 రిజిస్టర్డు H నం. 46

గోలకొండపత్రిక

13—1—1959 హైదరాబాద్ మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

పరిపాలనలో పొదుపు అవశ్యకత

హైదరాబాద్, జన 12: ప్రత్యక్ష పన్నుల పరిపాలనా విచారణ సంఘాధ్యక్షుడు శ్రీ మహావీర్ త్యాగి (ఎం—పి) సంఘ సభ్యుల గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి ఏర్పాటుచేసిన విందుసందర్భంగా ప్రసంగిస్తూ ఎక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారానే ఏ దేశమైనా ఎక్కువ ఐశ్వర్యవంతం కాగలదన్నారు. మనవద్ద కాలకు తగినంత డబ్బు లేనందున పరిపాలనలో పొదుపు అవసరమన్నారు. పన్నులు వసూలుచేసే వారికి, ఎసెసర్లకుమధ్య సహకారాన్ని పెంపొందించడం కమిటీ బాధ్యతలలో ఒకటని శ్రీ త్యాగి అన్నారు. ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. జి. లక్ష్మీ నర్సు సంఘ సభ్యుల్ని ఆహ్వానించారు. ఉపాధ్యక్షుడు జావర్ హుసేన్ ఖాతి వందన సమర్పణం గావించారు-

ఆదివాసుల పునరుద్ధరణ కృషి

బోర్డి, జనవరి 12: దేశం ఆదివాసుల్ని పునరుద్ధరించే పనిని నెరవేర్చాలంటే వారుండే ప్రాంతాలకు వెళ్ళి మిషనరీలవలె పనిచేసే కర్మిమ శిక్షణగల స్వార్థరహితమైన ధైర్యవంతులైన కార్యకర్తల్ని కూర్చడం అవసరమని ఐదవ ఆదివాసి సంక్షేమ మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ అన్నారు. వీరి అభివృద్ధి జరగనిదే సోషలిస్టు సమాజనిర్మాణం జరగదని హోంమంత్రి పంత్ అన్నారు. గవర్నర్ శ్రీప్రకాశ్ ప్రదర్శనాన్ని ప్రారంభించారు బొంబాయి కార్మికమంత్రి శాంతిలాల్ షా, సభాధ్యక్షుడు శ్రీవి ఎల్. మెహతా అధ్యక్షోపన్యాసంయిస్తూ దేశంలోని రెండుకోట్లమంది ఆదివాసుల ఆదాయాన్ని హెచ్చించాలన్నారు-

రాష్ట్ర అధికారభాషగ త్వరలోనే తెలుగు ప్రవేశపెట్టబడవచ్చు

అన్ని యిబ్బందుల్ని తొలగించ గలమనిముఖ్యమంత్రి ఆశాభావం

జూలై నాటికి రాష్ట్రంలో భూసంస్కరణల శాసనం

రాష్ట్రాని కంతకూ వర్తించాలా? లేదా? అనే సమస్యను సెలక్టు కమిటీ పరిశీలిస్తున్నది

మద్రాసు, జనవరి 12

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్ర భూసంస్కరణల బిల్లు యీ సంవత్సరం జూలైలో ఆమోదించబడుతుందనే ఆశాభావాన్ని నేడు వెలిబుచ్చారు.

ఆ బిల్లు మొత్తం రాష్ట్రానికి ఉద్దేశించబడాలా? అనేది యిప్పటి సమస్య అనీ, ప్రస్తుతం సెలక్టు కమిటీ బిల్లును పరిశీలిస్తున్నదనీ హైద్రాబాద్ కు బయలుదేరి వెళ్లేముందు విమానాశ్రయంలో శ్రీ సంజీవరెడ్డి విలేఖరులకు చెప్పారు. తెలంగాణలో యిప్పటికే భూసంస్కరణల చట్టం ఒకటి అమలులో ఉన్నందున యీ ప్రశ్న ఉదయించినదన్నారు.

మొత్తం రాష్ట్రానికి ఒకే విధమైన శాసనం ఉండాలని తాను భావిస్తున్నానన్నారు.

అధికార భాషగా తెలుగు

ఆంధ్రప్రదేశ్‌లో అధికారభాషగా తెలుగును ప్రవేశ పెట్టేందుకు అవసరమైన పద్ధతుల్ని సూచించడానికిగాను తగిన పరిశీలన జరపడానికి ఒక ప్రత్యేక ఉద్యోగిని తన ప్రభుత్వం నియమిస్తుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తెలుగును ప్రవేశపెట్టడంలో యిప్పుడు కొన్ని యిబ్బందులున్నవని ఆయనన్నారు ఉర్దూ, ఇంగ్లీషులనే అలవాటుపడిన పూర్వ హైద్రాబాద్ రాష్ట్ర ఉద్యోగులు, రాష్ట్రంలో పనిచేస్తున్న అఖిలభారత సర్వీసు ఉద్యోగుల యిబ్బందుల్నికూడ ప్రభుత్వం పరిశీలించాలన్నారు.

ఈ యిబ్బందులన్నిటినీ పరిష్కరించి త్వరలో తెలుగును ఆంధ్రప్రదేశ్‌కు అధికార భాషను చేయగల స్థితికి రాగలమని ఆశిస్తున్నామని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రత్యేకోద్యోగి యీ ప్రశ్నలోని అన్ని అంశాలనూ పరిశీలించి తగు సూచనలు చేస్తారు.

సరిహద్దులో మళ్ళీ పాక్ దళాల కాల్పులు

డిసెంబర్ 28 తేదీ ఒప్పందం మూడోసారి ఉల్లంఘన

జాచారు, జన 12

పశ్చిమాన రిజర్వు అడవిలోని హర్తతిల్లా సరిహద్దులో నిన్న సాయింత్రం పాకిస్తాన్ దళాలు కొన్ని రౌండ్లు కాల్పులు జరిపినవి.

కాల్పుల విరమణ ఒప్పందంమేరకు భారత సరిహద్దు దళం తిరిగి కాల్పులు జరపలేదు.

కాచార్ డిప్యూటీ కమిషనర్ పిల్లిట్ (తూర్పు పాకిస్తాన్) డిప్యూటీ కమిషనర్‌కు శీఘ్ర ఆక్షేపణను తెలియజేశారు. వెంటనే అట్టి కాల్పుల్ని విరమింపజేయాలని కోరారు.

కాచార్, సిల్లెట్ డిప్యూటీ కమిషనర్లు డిసెంబర్ 28 నుండి అమలు జరపడానికి యుద్ధవిరమణ ఒప్పందాన్ని కుదుర్చుకొన్న తరువాత పాకిస్తాన్ దళాలు కాల్పులు జరపడం యిది మూడోసారి.

మూడు సంఘాల ఉద్యోగుల సమష్టి కృషి

తమ డిమాండ్లను సాధించుటకై

హైదరాబాద్, జన 12

రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, ఆంధ్రప్రదేశ్ నాన్‌గజిటెడ్ అధికార్లసంఘ కార్యాచరణ సంఘాలు నిన్న యిక్కడ సమావేశమై ఉద్యోగుల కనీస కోర్కెలు తీరేందుకు అందరికీ ఒకే కార్యక్రమాన్ని రూపొందించడానికి సంయుక్త కార్యాచరణ సంఘాన్ని నియమించినది

పే కమిటీ సిఫార్సులు ఉద్యోగులకు న్యాయమైన రిలీఫ్‌ను యివ్వలేదని సమావేశంలో పేర్కొనబడింది.

ఈ నెలాఖరులోగాని, వచ్చేనెల ప్రారంభంలోగాని ఉద్యోగుల ఆశాభంగాన్ని వ్యక్తపరచడానికి తొలి దర్యగా "డిమాండ్స్ డే"ను జరపాలని సమావేశం నిర్ణయించినది.

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని ఉద్యోగులకు రు. 8 నగర భత్యాన్ని తిరిగి యివ్వాలనీ, టైపిస్టులకు రు. 10, స్టెనోగ్రాఫర్లకు రు. 35 ప్రత్యేక వేతనాన్ని తిరిగి యివ్వాలనీ, అన్నిచోట్ల ఉద్యోగులకు యింటి అద్దె అలవెన్సు యివ్వాలనీ ఉద్యోగులు కోరుతున్నారు.

నగరానికి ముఖ్యమంత్రి రాక

షాబాద్, ఖమ్మం, విజయవాడ పర్యటనల రద్దు

హైదరాబాద్, జనవరి 12

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విమానంలో మద్రాసు నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన గత మూడుదినాలుగా మద్రాసులో చికిత్స పొందారు.

ఆదేవిమానంలో మద్రాసు నుండి ఢిల్లీకి రాష్ట్రశాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కూడా ప్రయాణం చేశారు. శ్రీ సుందరయ్య ఢిల్లీనుండి రాచపుండు వ్యాధి చికిత్సకోసం మాస్కో వెళ్తారు.

ముఖ్యమంత్రి పూర్తిగా విశ్రాంతి గైకొనాలని డాక్టర్లు సలహా ఇచ్చినందున యీనెల 15న తన షాబాద్ పర్యటనను, జనవరి 21నుండి 25వరకు ఖమ్మం, కృష్ణాజిల్లాల పర్యటనను ఆయన రద్దు చేసుకున్నారు. ముఖ్యమంత్రి ఆరోగ్యం బాగుపడినప్పటికీ పూర్తిగా కోలుకోలేదు.

రాష్ట్రపతి బొంబాయి పర్యటన సమాప్తి

బొంబాయి, జన 12

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీ మధ్యాహ్నం ప్రత్యేక రైలులో ఇక్కడి నుండి తాణా జిల్లాలోని బోర్డికి వెళ్ళే నిమిత్తం ఘోల్వాడ్ స్టేషన్‌కు వెళ్ళారు- ఈ సాయంత్రమే బోర్డిలో రాష్ట్రపతి భారతీయ ఆదిమ జాతి సేవకసంఘ ఆధ్వర్యాన ఐదవ గిరిజన సంక్షేమ మహాసభకు ప్రారంభోత్సవం జరిపారు-

నాగపూర్ నుండి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చిన కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ కూడా డా॥ ప్రసాద్‌తో రైలులో వెళ్లారు. వీరిరువురూకూడా బోర్డి మహాసభలో యీ రాత్రి ప్రసంగించారు.

రాష్ట్రపతి వెంట బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్‌కూడా ఉన్నారు.

ఈ ఉదయం తాతా స్మారకాసువతి, తాతా కాన్సర్ పరిశోధనాలయాన్ని సందర్శించడంతో రాష్ట్రపతి మూడుదినాల బొంబాయి పర్యటన ముగిసింది. ఆసువతిలో తనకు పుష్పగుచ్ఛం అందించిన ఆరేండ్ల బాలరోగి కె. కె. మహిత్రికి ఆయన ఒక గులాబిని బహూకరించి ఆటోగ్రాఫ్ ఇచ్చి అతనితో కలిసి ఫొటో తీయించుకున్నారు. ఈ ఆసువతిలో గత 17 సంవత్సరాలుగా 70 వేల మంది రోగులకు చికిత్స జరిగింది.

శ్రీ ధేబర్ స్థానే శ్రీమతిఇందిరాగాంధీ

కాంగ్రెసు అధ్యక్షపదవికి "తగినవ్యక్తి"అని కామరాజ్, సంజీవరెడ్డి, నిజలింగప్ప, మాధవన్ నాయర్ల సంయుక్త ప్రకటన

మద్రాసు, జనవరి 12

కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ ధేబర్ స్థానే శ్రీమతి ఇందిరా గాంధీ "తగిన వ్యక్తి" అని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవన్ నాయర్ నేడిక్కడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

వీరంతా నాగపూర్ నుండి యిక్కడికి వచ్చినవారే, వారిలా పేర్కొన్నారు. "శ్రీ ధేబర్ నాలుగేండ్ల పాటు కాంగ్రెసుకు, దేశానికి చాలా సేవచేసి పదవీ విరమణ చేస్తున్నారు. అందువలన ఆయన స్థానంలో ఎన్నుకోడానికి శ్రీమతి ఇందిరా గాంధీ తగినవారని భావిస్తున్నాం. రాజకీయ, సాంఘిక తదితర రంగాలలో ఆమె చేసిన ప్రజాసేవ అందరికీ తెలిసినదే. అందువలన యిక్కడ వివరించడం లేదు. మా సూచనను అంతా ఆమోదిస్తారనీ, మహత్తరమైన ఈ బాధ్యతా స్వీకారానికి ఆమె అంగీకరిస్తారనీ నమ్ముతున్నాం.

ఇతర రాష్ట్రాల ప్రతినిధులుకూడ అధ్యక్ష పదవికి పేర్లు ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది.

గ్రోట్వాల్‌తో నెహ్రూచర్చలు

మ్యూనిచ్, జనవరి 12

నేడిక్కడికి వచ్చిన తూర్పు జర్మనీ ప్రధాని డా॥ ఓటో గ్రోట్వాల్ నేటి మధ్యాహ్నం నాగపూర్ నుండి తిరిగి వచ్చిన భారత ప్రధాని నెహ్రూను కలుసుకొని రెండు గంటలపాటు అంతర్జాతీయ పరిస్థితిపై చర్చలు జరిపారు- తూర్పు జర్మనీ ఉప ప్రధాని డా॥ లోథర్ బాల్జు, భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. దత్ కూడ ఆ సమావేశంలో పాల్గొన్నారు-

గ్రోట్వాల్ దంపతులు గౌరవార్థం నేటి రాత్రి ప్రధాని నెహ్రూ విందు చేశారు-

నేటి మధ్యాహ్నం గ్రోట్వాల్ దంపతులు రాజఘాట్‌కు వెళ్ళి గాంధీజీ సమాధిపై పూలమాల వేశారు. సాయంత్రం గ్రోట్వాల్ ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను కలుసుకొని మాట్లాడారు.

రేపు ఉదయం గ్రోట్వాల్ బృందం మీరట్‌వద్ద బోసీ కమ్యూనిటీ ప్రాజక్టును సందర్శిస్తారు. సాయంత్రం ఇండియా 1958 ప్రదర్శనం చూస్తారు.

బ్రిటన్‌లోని భారతీయ మహిళల విద్యాసంఘం

భారతీయ స్త్రీ పట్టభద్రులకు విద్యా బోధనలో పోస్టు గ్రాడ్యుయేటు శిక్షణ

న్యూఢిల్లీ, జనవరి 12

లండన్ విశ్వ విద్యాలయంలో 1959-60 సంవత్సరంలో విద్యాబోధనలో ఒక సంవత్సరం పోస్టు గ్రాడ్యుయేటు శిక్షణ పొందగోరు భారతీయ స్త్రీ పట్టభద్రులనుంచి లండనులోని భారతీయ మహిళల విద్యాసంఘం వారు దరఖాస్తులను కోరుతున్నారని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది: ఈ పోస్టు గ్రాడ్యుయేటు శిక్షణ పొందేవారికి 200 పౌనులు యిస్తారు. అభ్యర్థులు ఉన్నత ప్రాథమిక ఆనర్సు డిగ్రీ, దానికితోడు విద్యాబోధనలో డిగ్రీలేక డిప్లొమా కలిగి వుండాలి. విద్యాబోధనలో కనీసం మూడు సంవత్సరాల అనుభవంకూడ వుండాలి. దరఖాస్తుదారుల వయస్సు 1959 మార్చి ఒకటవ తేదీనాటికి 30 సంవత్సరాలలోపు వుండాలి. మిగిలిన ఖర్చులను అంటే పోషణ వ్యయం 250 పౌనులూ, భారత దేశంనుంచి యునైటెడు కింగ్‌డమ్‌కు రాకపోకల ఖర్చులూ భరించే స్తోమత తమకు వున్నదని పత్రి పూర్వకంగా నిరూపించాలి.

దరఖాస్తులతో వారి ఫొటో, ధృవపర్చిన సర్టిఫికేట్లప్రతులూ, యోగ్యతా పత్రాలూ, ఆరోగ్యాన్ని గురించిన సర్టిఫికేటూ, పైన పుదహరించిన పద్ధతిలో ఆర్థికస్తోమతను గురించిన హామీ పత్రం జతపర్చి, 1959 మార్చి ఒకటవ తేదీలోగా యీ క్రింది చిరునామాకు పంపాలి. సెక్రటరీ ఇండియన్ ఉమెన్సు ఎడ్యుకేషన్ అసోసియేషను, 191, టెంపుల్ చేంబర్సు టెంపుల్ అవెన్యూ, లండన్, ఇ. సి. 4.

గాంధీజీని హత్యచేసిన గాడ్సె పిషటీన్

తనను విడుదల చేయాలని. సుప్రీంకోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 12

మహాత్మాగాంధీ హత్యనందర్భంలో యావజ్జీవ కారాగార శిక్షను అనుభవిస్తున్న గోపాల్ వినాయక్ గాడ్సే హెబియస్ కార్పస్ దరఖాస్తును సుప్రీంకోర్టు నేడు త్రోసివేసింది.

1949 ఫిబ్రవరి 10 న శిక్షవిధించబడిన గాడ్సే తన పిటిషన్‌లో జైలు నియమాల ప్రకారం శిక్షకు రిమిషన్లుయిస్తే 1957 జూలై 22 ననే తాను విడుదల కావలసి ఉన్నదనీ. అలా చేయకపోవడం అక్రమం, విచక్షణ క్రిందికి వస్తుందనీ పేర్కొన్నాడు.

కోర్టు ఆవాదాన్ని అంగీకరించలేదు. 1958 మార్చి 8 న కూడ గాడ్సే పిటిషన్ త్రోసివేయబడింది.

ఇండియాలో కాశ్మీర్ ఉన్నట్లుచూపే పత్రాలు

పాకిస్తాన్‌లో ప్రవేశించకుండా పాక్ ప్రభుత్వ నిషేధం

కరాచి, జనవరి 12

కాశ్మీర్‌ను భారతదేశంలో భాగంగా సూచించే పటాలు, పత్రికలు తదితర డాక్యుమెంట్లు ఏవీ భూమి, సముద్రం, విమాన మార్గాల గుండా పాకిస్తాన్‌కు రాకుండా పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధించినది.

జునాఘడ్, మన వదర్‌లను భారత అంతర్భాగాలుగా సూచించే పత్రాలు కూడ లోగడనే నిషేధించబడినవి.

పే కమిటి సిఫారసుల పట్ల తెలంగాణా జిల్లాల తీవ్రనిరసన

వివిధప్రదేశాలలో జరిగిన సభలలో జి. ఓ. 2004ను విమర్శిస్తూ పలువురి ప్రసంగాలు

హైదరాబాద్, జనవరి 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘ ఆదేశానుసారము, గత వారము తెలంగాణా జిల్లాలన్నిటి యందు పేకమిటి సిఫారసుల పట్ల, 27-12-58 ప్రభుత్వము జారీ చేసిన ఆర్డరుపట్ల తీవ్ర ప్రాతికూల్యము ప్రకటించుచూ భారీ యెత్తున ఉపాధ్యాయుల సభలు జరిగినవి. వేతనముల సంఘపు సిఫారసులను నిరాకరిస్తూ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, విద్యామంత్రులకు టెలిగ్రాములు పంపబడినవి. జి. ఓ నెం 2004 యొడ నిరసనగ చీఫ్ సెక్రెటరికి తంతులు పంపబడినవి.

నల్గొండ జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యర్యమున భువనగిరిలో జిల్లా శాఖాధ్యక్షులు శ్రీ నాగేంద్రరావు అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. తాలూకా ఉపాధ్యాయ సభ శ్రీ డి. యన్. నాయుడు అధ్యక్షతను భువనగిరిలో జరిగెను. మిరియాలగూడలో శ్రీ శివరాజ్ అధ్యక్షతను తాలూకా ఉపాధ్యాయుల నిరసనసభ జరిగెను. ఇబ్రహీం పట్నంలో జనవరి 10 న హైదరాబాదు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ గురుచరణం అధ్యక్షతను జరిగిన సభలో, తాలూకా కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం నిరసన తీర్మానములను ప్రతిపాదించెను. తాండూరులో 11వ తేదిన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ రామమూర్తి అధ్యక్షతను జరిగిన సమావేశమునందు, హైద్రాబాదు జిల్లా అర్డనైజింగ్ సెక్రెటరి శ్రీ కె. డి. సంజీవరావు, తాలూకా కార్యదర్శి శ్రీ జైరాజ్ పేకమిటి సిఫారసులలోని లోపములను వివరించిరి. పాలాదులో శ్రీ యం. నరసింహారావు అధ్యక్షతను తీర్మానము ప్రతిపాదింపబడెను. అల్వాల్‌లో శ్రీ చౌధురి అధ్యక్షతను జరిగిన సమావేశమందు, శ్రీ కిష్టంరాజు ప్రసంగించిరి. వరంగల్ సభలో జిల్లా శాఖ అధ్యక్షులు తమప్రసంగములలో రాష్ట్రపునర్నిర్మాణానంతరము తెలంగాణాలో దినదినము అధికమగుచున్న క్లిష్టపరిస్థితుల దృష్ట్యాప్రభుత్వోపాధ్యాయ సంఘము ఆదేశించిన మహత్తర ఉద్యమమును విజయవంతమ కావించవలసినదని ఉద్ఘాటించిరి.

ఖమ్మంలో జిల్లాశాఖాధ్యక్షులు శ్రీ పి.వివేక్ సాగర్ అధ్యక్షతను నిరసన సభ జరిగెను. సంగారెడ్డిలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు శ్రీ కె. వీరమల్లయ్య గౌడ్ అధ్యక్షతనుబహిరంగ సభ జరిగెను. కరీంనగరులో జిల్లా అధ్యక్షులు శ్రీ రాజన్న సమావేశమును ఏర్పాటుచేసిరి మంజూరాబాదు, సుల్తానాబాదు మంథెన, మెట్టుపల్లి, జగిత్యాల సిరిసిల్లలలో కూడా ఉపాధ్యాయసభలు జరిగెను. నవాబుపేట నగరంలో జిల్లా అధ్యక్షులు శ్రీ వెంకటరత్నం అధ్యక్షతను నిరసన సమావేశము జరిగెను నిజామాబాదులో శ్రీ రామచంద్రసింగ్ అధ్యక్షతను జరిగిన సభలో 400 మంది ఉపాధ్యాయులుపాల్గొనిరి. ఆదిలాబాదుజిల్లాలో ఆసిఫాబాదులో జిల్లా అధ్యక్షులు శ్రీ కె. శ్రీకృష్ణమూర్తి అధ్యక్షతను జరిగిన సభలో జిల్లా కార్యదర్శి శ్రీకృష్ణమాచారి ప్రసంగించిరి. సికింద్రాబాదునగర శాఖాధ్యర్యమున జరిగిన సభయందు కార్యదర్శి శ్రీ టి. ఆనందరావుతీర్మానములను ప్రతిపాదించిరి. తూర్పు హైదరాబాదు ప్రధానోపాధ్యాయుల సభ హయాతునగరంలో సమావేశమై స్టేట్ కౌన్సిలర్ శ్రీ యం.ఎ.ఫాజిల్ ప్రతిపాదించిన తీర్మానమును ఆమోదించింది. కాలేజి ఆఫ్ ఎజ్యుకేషనులో ప్రధానోపాధ్యాయుల సభయందు హైదరాబాదు జిల్లా కార్యదర్శి శ్రీ సి- రామయ్య ఉపన్యసించిరి- నల్లగుట్ట బాలికోన్నతపాఠశాలయందు జరిగిన సభలో శ్రీ మతి నాథం పే కమిటి నివేదికనుఖండించిరి. హాయిదరాబాదు నగరశాఖవారిచే జరుపబడిన సభయందు నగరశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ మబ్బీర్ హుస్సేన్ నిరసన తీర్మానములను ప్రతిపాదించిరి- హాయిదరాబాద్ వార్డ్ ఎ మరియు బి ఉపాధ్యాయులు యీరోజున నిరసనసభను రాజధానిలో జరిపిరి. (వ్రా-వి)

తూర్పుపాకిస్తాన్ కాందిశీకుల అరెస్టు

కలకత్తాలో 144 సెక్షన్‌ను ఉల్లంఘించి ప్రదర్శనలు చేయగా

కలకత్తా, జనవరి 12

ప్రస్తుతం దల్‌హౌసీ స్క్వేర్ ప్రాంతంలో అమలులోనున్న 144వ సెక్షన్‌ను ఉల్లంఘించినందుకు మధ్య కలకత్తాలోని బౌబజార్, లాలాబజార్‌లలో 12 గురు స్త్రీలు, పిల్లలతో సహా 48 గురు తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులు నేడు అరెస్టు చేయబడినారు-

వాయవ్య పాకిస్తాన్‌లో కాందిశీకులకు పునరావాసం కల్పించాలని కోరుతూ ఐదు రోజులుగా ప్రదర్శనలు జరుగుతున్నవి- మొత్తం అరెస్టయిన వారి సంఖ్య 882కు పెరిగింది-

వ్యాపారనిర్వహణకై ఒకశిక్షాస్మృతి

దేశంలో అవసరమని శ్రీమన్నారాయణ ఉద్బోధ

జబ్బల్పూర్, జనవరి 12

వ్యాపారస్తులు అక్రమలాభాలార్జిస్తూ సత్పేరుల్ని దోచుకొనే అవకాశం లేకుండా వ్యాపారం సరైన రీతిలో సాగేట్లు ఒక శిక్షాస్మృతి ఏర్పడాలని కాంగ్రెసు మాజీ కార్యదర్శి ప్లానింగు కమిషన్ సభ్యుడు నగు శ్రీమన్నారాయణ ఉద్ఘాటించారు.

ఇక్కడ గోవిందరాం సక్సేరియా కళాశాలలో విద్యార్థి యూనియన్ పదవ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ మన్నారాయణ విదేశాల్లో వ్యాపారంమీద వాణిజ్యవ్యవహారాలమీద కొంత కంట్రోలు ఉన్నదన్నారు. అమెరికా, జపాన్ వంటి ధనస్వామ్య దేశాల్లో కూడా వ్యాపారంమీద కొంతప్రభుత్వ అజ్మాయిషీ ఉండి అక్రమ లాభాల తంతు అరికట్టబడుతున్నదని ఆయన చెప్పారు.

వాణిజ్య వ్యాపారరంగాలలో ప్రతిపోట వ్యాపారస్తులు ప్రజావిశ్వాసాన్ని చూరగొనాలనీ వ్యాపారస్తులు తమ వస్తువులను సరసధరలకు అమ్మి అక్రమలాభాలనుండి దూరమై ప్రజలను దోచుకోడం మానినానాడే ప్రజా విశ్వాసం లభిస్తుందనీ శ్రీ మన్నారాయణ ఉద్బోధించారు.

ప్రతివిషయాన్ని నిర్మాణాత్మకంగా విమర్శించడం ప్రజలలో దూరమవుతున్నదనికూడా ఆయనఅన్నారు ప్రజలు ఇలాంటి అపభ్రంశ విమర్శలు మాని మనం సాధించిన విజయాలను మెచ్చుకోగలిగితే జాతీయాభివృద్ధి వధ కాలన్నింటికీ కావలసిన ప్రజా సహకార వాతావరణం లభించుతుందని కూడా శ్రీమన్నారాయణ చెప్పారు.

వ్యక్తి మంచితనానికి దేశం మంచితనానికి సంబంధం ఉంటుందని ఆయన అన్నారు.

తూర్పు జర్మనీ ప్రధానికి ఢిల్లీలో స్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 12

భారతీయ నాయకులతో తన సమాలోచనలు శాంతి స్థిరకాలు కాగలవన్న ఆశాభావాన్ని తూర్పు జర్మనీ ప్రధాని డా॥ ఓటోగ్రోట్వాల్డు నేడు వెల్లడించాడు.

డా॥ గ్రోట్వాల్డు యీవేళఉదయం బగ్దాద్ నుండి ప్రత్యేక విమానంతో ఇక్కడికిచేరారు. నేడే ఆయన ప్రధాని నెహ్రూను, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ను కలుస్తున్నారు. నేటి సాయంత్రమాయన మహాత్ముని సమాధిని సందర్శించి పుష్పాంజలి సమర్పించారు.

ఐదు దినాల భారతదేశపర్యటనపై యీవేళవచ్చిన డా॥ గ్రోట్వాల్డుకు విమానాశ్రయంలో రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్, ఢిల్లీ మేయర్ శ్రీమతి అరుణ, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. దత్, సమాచార ప్రసార మంత్రి డా॥ బి. వి. కేస్కర్, సాంస్కృతిక సంబంధాల మంత్రి హుమాయూన్ కబీర్ ఆఫ్రికా, తూర్పు ఐరోపా రాజ్యాల రాయబార ప్రతినిధులు స్వాగతమిచ్చారు.

తూర్పు జర్మనీ ప్రధాని డా॥ గ్రోట్వాల్డుతో పాట ఆయన భార్య, విదేశాంగ మంత్రి శ్రీ॥ లోథర్ బోల్జు వచ్చారు. పాఠశాల బాలికలు డా॥ గ్రోట్వాల్డుకు పుష్పగుచ్ఛాలు అందించారు. ఢిల్లీలోని జర్మన్ పిల్లలుకూడా స్వాగతంలో పాల్గొన్నారు.

విలేఖరులతో మాట్లాడుతూ డా॥ గ్రోట్వాల్డు తనయిబడిన స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ శాంతి సుస్థిరత: పాటుపడగల శక్తి భారతీయుల్లో కానవస్తున్నట్లాయన పేర్కొన్నారు.

నాగపూర్‌నుండి భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడే ప్రత్యేక విమానం "రాజహంస"లో 11—20లకు బయలుదేరి ఢిల్లీకి వచ్చారు. ఆయనతోపాటు శ్రీ మతి ఇందిరా గాంధి కూడా వచ్చారు.

విశాఖపట్నం మున్సిపల్ కౌన్సిల్ రద్దు

హైదరాబాద్, జన 12

సంతృప్తికరంగా పనిచేయని కారణంగా జనవరి 10 నుండి విశాఖపట్నం మునిసిపల్ కౌన్సిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జేసింది.

తూర్పుపాకిస్తాన్ కాందిశీకుల అరెస్టు

కలకత్తాలో 144 సెక్షన్‌ను ఉల్లంఘించి ప్రదర్శనలు చేయగా

కలకత్తా, జనవరి 12

ప్రస్తుతం దల్‌హౌసీ స్క్వేర్ ప్రాంతంలో అమలులోనున్న 144వ సెక్షన్‌ను ఉల్లంఘించినందుకు మధ్య కలకత్తాలోని బౌబజార్, లాలాబజార్‌లలో 12 గురు స్త్రీలు, పిల్లలతో సహా 48 గురు తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులు నేడు అరెస్టు చేయబడినారు-

వాయవ్య పాకిస్తాన్‌లో కాందిశీకులకు పునరావాసం కల్పించాలని కోరుతూ ఐదు రోజులుగా ప్రదర్శనలు జరుగుతున్నవి- మొత్తం అరెస్టయిన వారి సంఖ్య 882కు పెరిగింది-

మాస్టర్ తారాసింగు పాకిస్తాన్ ప్రయాణం

అమృతసర్, జనవరి 12

అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ యీ ఉదయం పాకిస్తాన్‌కు బయలుదేరి వెళ్లాడు.

గురుద్వార్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తాను నిర్వహించ దలిచిన ఉద్యమం విజయాన్ని పొందాలని నన్‌కనాసాహెబ్, డెహ్రాసాహెబ్‌ల వద్ద ప్రార్థనలు జరిపి రావడానికి ఆయన తన పాకిస్తాన్ ప్రయాణాన్ని ఉద్దేశించారు.

పంజాబు విధానసభ యీ మధ్య గురుద్వార్ సవరణబిల్లును ఆమోదించిన విషయం పాఠకులెరిగినదే.

సంక్రాంతికి నూతన స్టాకు వచ్చినది

RAM DRESSES

రామ్ డ్రెసెస్

సుల్తాన్ బజార్ క్రాస్, హైదరాబాద్. (A.A)

modern wear NEEDS PROFESSIONAL CARE SEND IT TO FASHIONS ELECTRIC DRY-CLEANERS

దర్శించండి:—

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

ముకర్రంజాహిరోడ్, హైదరాబాద్.

మూడో ప్రణాళికలో శబరి ప్రాజెక్టు

కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్‌కు మెమోరాండం

భద్రాచలం, జన 11

భారత ప్రభుత్వ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి ఎన్. లక్ష్మీమీనన్ యితర అధికారులతో యిచ్చటికి రాగా గోదావరి రేవువద్ద శ్రీ శ్రీరామ కృష్ణప్ప [అసిస్టెంటు కమీషనర్, ఎన్‌డోమెంట్సు], శ్రీ ఎ తిరుపతిరావు [ట్రస్టీ], శ్రీ వనమా వెంకటేశ్వరరావు [టి సి సి. అధ్యక్షులు]. కార్యదర్శి శ్రీ వై వి. శివశాస్త్రి. దేవస్థానం మేనేజరు శ్రీ కొండపల్లి రామచంద్రారావు స్వాగతమిచ్చారు ఏజన్సీ అభివృద్ధికి కేంద్రం ఎక్కువ దనపోయిం చెయ్యగలదు లకు వెంకటాపురం నుండి కూనవరం వరకూ వున్న రోడ్డు వాగులపై ఎత్తుగా వంతెనలు కట్టుటకు కొత్త గూడెం నుండి బూర్గంపాడువరకూ రైల్వేలైను వేసి ఏజన్సీ ప్రాంతమునకు సౌకర్యములు కలుగజేయ వలసినది గామాశివపంచవర్ష ప్రణాళికలో "శబరి" ప్రాజెక్టు కట్టుటకు మంజూరు చేయుటకు విన్నపంచేస్తూ ఆమెకు మెమోరాండం సమర్పించబడింది. శ్రీమతి లక్ష్మీమీనన్ కేంద్ర మంత్రులతో యీ విషయములపై సంప్రదించగలనన్నారు. దేశాభ్యుదయమునకు పార్లమెంటు సభ్యులు తరుచు పర్యటన చేయవలెనని, శాంగ్రెస్‌ను బలపర్చవలసినదిగానూ ఆమె ప్రజలకు తెలిపారు.

వినోద కార్యక్రమంలో గందరగోళం

లాఠీఛార్జి, రాళ్ళవర్షంవలన అనేకమందికి గాయాలు

అకయంకర్‌నగర్, జన 11

వేటరాత్రి బొంబాయి సినిమా తారల సాంస్కృతిక కార్యక్రమం జరిగిన బహిరంగ కాంగ్రెసు పెండాల్‌లో ప్రధాన ద్వారంగుండా చొచ్చుకొని రాలోయిన వేలాది ప్రజల్ని అదుపులో పెడుతున్న వందలాది పోలీసులు, వాలంటీర్లతో ప్రధాని నెహ్రూ, బొంబాయి ముఖ్యమంత్రి చ్యవన్ కూడ కలిశారు.

పెండాల్‌లో లక్షమంది ఉండగా బయటఉన్న మరో లక్ష మంది లోపలకు తోసుకొనిపోలోయారు ఆనందర్భంలో అరుసార్లుజరిగిన లాఠీఛార్జిలో దెబ్బలు తగిలిన 48 గురిని ఆసుపత్రిలో చేర్చారు.

లోపల ఉన్నవారు వేదికవైపుకు తోసుకొని పోవాలని ప్రయత్నించడంతో వారిని అదుపులో పెట్టడం కష్టమైపోయింది.

చిన్న మొత్తాల పొదుపుఉద్యమాన్ని విస్తృతంచేసే సందర్భంలో యీవినోద కార్యక్రమం ఏర్పాటయింది.

ఈ సందర్భంలో రాళ్ళు రువ్వబడటంవలన సుమారు 60 మంది గాయపడ్డారు.

పాల సహకార విక్రయ సంఘం

నల్లగొండ, జన 12

నల్లగొండలో 5-1-59 సాయంత్రం 8 గంటలకు వెనుకబడిన జాతుల జిల్లా సంఘ అధ్యర్యమున యాదవుల సమావేశం జరిగినది. దీనికి శ్రీ డా॥ పి. లింగయ్యగారు అధ్యక్షత వహించారు. యీ సమావేశానికి పరిసర గ్రామ యాదవులు 500 మంది హాజరు అయినారు.

తొలుత శ్రీ జి. మల్లయ్య వెనుకబడిన జాతుల సంఘ ఉపాధ్యక్షులు మాట్లాడుచూ యాదవులు పాలను హోటల్ లందు ప్రతిదినం 3000 శేర్ల వరకు అమ్మకం చేయుచు ఉదయం నుండి, సాయంత్రంవరకు పనిచేయుచున్నారని వీరు సహకార పద్ధతిన పాల విక్రయ కేంద్రాన్ని రిజిస్టర్ చేయించుకొనిన ఉపయుక్తంగా ఉండగలదని తెలిపిరి. యింకా ఈ సంఘ కార్యదర్శి గుంటి రాములు సంఘ సభ్యులు పెదబాలయ్య, శ్రీఅంజయ్య, శ్రీ వెంకటాచారి, శ్రీ మన్నెం పల్లయ్య, యాదవుల అభివృద్ధి మార్గాలను తెలిపిరి. తదనంతరం యీ క్రింది తీర్మానాలు గావించబడినవి:

1. నల్లగొండలో పాల సహకార సంఘం ఏర్పాటు చేయవలయును. 2. ప్రతివారు యిరువై రూపాయలు ఒక రూపాయి ప్రవేశ రుసుం చొప్పున రు. 4000 సేకరించవలెను. 3. ఈ సంఘ స్థాపనకు జిల్లా వెనుకబడిన సంఘం కాంగ్రెసు కమిటీవారు సహకరించవలెను.

పేర్లధనంవసూలు చేయుటకు యీ క్రింది కమిటీ ఏర్పాటు చేయనైనది:

అధ్యక్షులు:—శ్రీ మన్నెంమల్లయ్య, ఉపాధ్యక్షులు:- శ్రీ అల్ల పిన్నయ్య, కార్యదర్శి:— శ్రీ ఆవుల వెంకట్రాములు, కోశాధిపతి:- శ్రీ తరాల మల్లయ్య.

ఇంకా 19 మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

విళంబి సం॥ పుష్య శుద్ధ॥ చవితి
ఉ 8-14 శత ప 2-10
రా వ 9-3 మొ. 10 46 వరకు
భోగి పండుగ
(శాలివాహనశకము: 23-10-1880)
1959 జనవరి 13 మంగళవారము.

ఖద్దరు ఉద్యమం

"ఏ దృష్టితో గాంధీజీ ఖద్దరును స్వీకరించినారో అది అహింసయే మనజీవితమునకు పునాదియని మనము అంగీకరించినపుడే సార్థకము కాగలదు. లేనిచో అంబరుచరఖాఏర్పాటు చేసినను, మరే చరఖాను గూర్చి ప్లాను వేసినను, ఆ చరఖాలలో మిల్లుతో పోటీ చేసి ఆర్థిక రంగములో దృఢముగా నిలబడగలశక్తి ఏమియులేక పోవుటవలన ఈ ఖద్దరు ఉద్యమము నడువజాలదు."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 13

మంగళవారము

అఖిలభారత కాంగ్రెస్ సమావేశాలు

అఖిల భారతకాంగ్రెస్ సమావేశాలు విజయవంతముగాముగిసినవి. ఆరురోజులపాటు, దేశములోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, పరస్పర అభిప్రాయాలు తెలుసుకొని, వివిధ సమస్యలను గూర్చి సమాలోచనలు గావించుకొనుట జరిగినది. ఈ చర్చలు, సమాలోచనలు కాంగ్రెస్‌ను పటిష్టము చేయుటకు తోడ్పడవలసి యుండును ఈ మధ్య కాంగ్రెస్ ప్రజలకు కొంతదూరమై పోవుచున్నదేమోయను అనుమానము కలుగుచున్నది. స్వయముగా శ్రీజవహర్లాల్ నెహ్రూగారు యీ అనుమానమును ప్రకటించియున్నారు. కాంగ్రెస్ వాదులు ఆత్మపరీక్ష చేసికొనవలసి యుండును. 1962 సంవత్సర మునకు వ్యవధి యేమంత యెక్కువగా లేదు. ఈ సత్యమును వివిధప్రాంతాల కాంగ్రెస్ గోష్ఠికులు గమనించి, సంస్థను పటిష్టము చేయు కృషికి నడుము కట్టవలసి యుండును.

ఈ సారి జరిగిన సభలో శ్రీ ఢేబర్ పదవీ విరమణ పూర్తిగా నిశ్చయమైనది. త్వరలో నే కాంగ్రెస్ నూతన అధ్యక్షులు ఎన్నుకొనబడగలరు. ఈ నూతన అధ్యక్షులు సుమారొక సంవత్సరమువరకు పదవిలో నుండగలరు. ఈ సంవత్సరము చాలముఖ్యమైనది. ఎందుకనగా కాంగ్రెస్ సంస్థ యెన్నికలు యీ సంవత్సరము జరుగ వలసియుండును. ఈ విధముగా ఎన్నుకొనబడిన క్రొత్త మండలి కాంగ్రెస్ లు, జిల్లా కాంగ్రెసులు, ప్రదేశ్ కాంగ్రెసులు మరియు అఖిల భారత కాంగ్రెసు సంఘము, 1960 సంవత్సరారంభమున అధికారములోనికి రాగలవు. ఈ విధముగా అధికారములోనికి రాగల కాంగ్రెసు సంఘాలమీద 1962 సంవత్సరపు యెన్నికల కార్యక్రమానికి దేశములో తగిన వాతావరణము కలిగించి కావలసిన యేర్పాటులు చేయవలసిన గురుతరమైన బాధ్యతఉండగలదు అందుచేత, కాంగ్రెస్‌కు నేతృత్వము వహించగల నాయకునికి, త్యాగము, శీలము, సమర్థత మొదలైన యోగ్యతలు మిక్కిలి అవసరమైయున్నవి.

పదవీ విరమణగావించనున్న శ్రీ ఢేబర్ ఇప్పటికి కొన్నిసంవత్సరాలనుండి కాంగ్రెసుఅధ్యక్షులుగా పనిచేసి, కాంగ్రెస్ సమస్యలను చక్కగా పరిశీలించియున్నారు. ఈ సారి తమ అధ్యక్షోపన్యాసములో శ్రీ ఢేబర్ మనదేశము యెదుర్కొనుచున్న వివిధ సమస్యలను గూర్చి వివరముగా ప్రస్తావించియున్నారు. ముఖ్యముగా పరిపాలనా సంబంధమైన సమస్యలనుగూర్చి శ్రీ ఢేబర్ తెలిపిన సంగతులు గమనించ దగియున్నవి. మన దేశ పరిపాలనా వ్యవస్థ అనేక ఇతర దేశాలవ్యవస్థలకన్న సమర్థవంతమైయున్నప్పటికిని ఇందులోకొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత కూడ చాల కలదని శ్రీ ఢేబర్ ఉద్ఘాటించి యున్నారు. తమ కర్తవ్యమును సరిగా నెరవేర్చకపోవుట, దైనందిన కార్యకలాపాలలో ఆలస్యము చేయుట, దుబారా ఖర్చులు చేయుట, అవినీతి లంచగొండితనములకు బాహాటముగాలొంగిపోవుట మొదలైన అవలక్షణాలు గమనించదగియున్నవనియు, వీనిని తొలగించకపోయినచో, మనదేశము క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసి రాగలదనియు, యీ క్లిష్ట పరిస్థితి యొక్క బాధ్యతను అధికారములో నున్న పక్షముమీద మోపుట జరుగగలదనియు శ్రీ ఢేబర్ హెచ్చరించి యున్నారు. ఈ హెచ్చరిక గమనించదగియున్నది. కాంగ్రెసు ఆశయాలకు అనుగుణముగా కాంగ్రెస్ సంస్థను నిర్మల సంస్థగా రూపొందించుటకొరకు కృషి చేయవలసిన బాధ్యత దేశములోని కాంగ్రెస్ వాదులందరి మీదను కలదు.

—....

ఖులీఖుతుబ్ షా వర్ధంతి

హిందూముస్లిం ఐక్యతకు కృషిచేసిన రాజని శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రశంస

హైదరాబాద్, జనవరి 12

హిందూ ముస్లిం ఐక్యత మరియు సంస్కృతికి ఖులీఖుతుబ్ షా చిహ్నం అని కేంద్ర రెవెన్యూ మరియు పౌరసరఫరాల మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు పేర్కొన్నారు.

ఇక్కడ నిన్న సాయంత్రం ఖులీఖుతుబ్ షా సమాధివద్ద ఏర్పరచబడిన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ వీరుఖుతుబ్ షా గుణగణాల ప్రస్తుతించారు. ఖుతుబ్‌షా హైదరాబాద్‌నగర స్థాపకుడు. 1611 లో మరణించారు.

ఇదారెఅదబియాత్ ఉర్దూఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కె. బ్రహ్మానంద రెడ్డి ఎమ్. నరసింగరావు నవాబ్ మెహదీ నవాజ్ జంగ్, పట్టాభి రామారావు గారలు హాజరయినారు.

నిజాం కళాశాల విద్యార్థుల విహారయాత్ర

హైదరాబాద్, జన 12

నిజాం కళాశాల విద్యార్థుల బృందం ఒకటి కలకత్తా హాల్టేక్ టాటా నగర్, భువనేశ్వర్, పూరీజగన్నాథ్ ఖరగ్‌పూర్ మున్నగునప్రదేశాలదర్శించి హైదరాబాద్‌కు వచ్చినది.

నిజాం కళాశాల సైన్స్‌అసోసియేషన్ ఈటూర్‌ను ఏర్పాటు చేసినది.

పేకమిటీ సిఫారసులపై ఎన్.జి.ఓ.ల అసంతృప్తి

ప్రతాపగిర్జి కోఠిలో జరిగిన సభలో నాయకుల ప్రసంగాలు

హైదరాబాద్, జన 12

నిన్న ప్రతాపగిర్జి కోఠిలో జరిగిన జంటనగరాల ఎన్-జి-ఓ-ల సమావేశంలో పేకమిటీ రిపోర్టులపై పలువురు తమ అసంతృప్తిని తెలియ పరచారు. ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ అసోసియేషన్, హైదరాబాదు ఎన్-జి-ఓ-ల సెంట్రల్ యూనియన్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీనికి హైద్రాబాదు ఎన్-జి-ఓ-ల కేంద్ర సంఘ అధ్యక్షులు ఎమ్. గోవిందరాజ్ పిళ్ళై అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ఎన్-జి-ఓ-ల సంఘ ప్రధాన కార్యదర్శి ఎ. శ్రీరాములు ఈ సమావేశంలో మాట్లాడుతూ తమ సంఘ గుర్తింపును ప్రభుత్వం ఎందుకు ఉపసంహరించరాదో సంజాయిషీ ఇచ్చుకొనవలసినదిగా తాకీదు వచ్చినదని ఈ అంశాన్ని సంఘపు చర్యాసమితి పరిశీలిస్తున్నదని వెల్లడి చేశారు.

వీరి తర్వాత మాట్లాడిన ప్రభుత్వ ఉపాధ్యాయసంఘ అధ్యక్షులు వి-వి-రాఘవాచారి ఎన్-జి-ఓ-లంతా సమైక్యంగా ఈసమస్యను పరిష్కరించుకొనడం సాధ్యమని సూచించారు.

నగర ఎన్-జి-ఓ-ల సంఘ కార్యదర్శి సత్యనారాయణ ఉద్యోగుల కనీస డిమాండ్ల వివరించారు. ఇంటి అద్దె అలవెన్సును ప్రత్యేకంగానే ఉంచాలని జంటనగరాలలోని అందరు ఎన్-జి-ఓ-లకు ప్రస్తుతం మాదిరిగానే నెలకు రు.6 చొప్పున సిటీ అలవెన్సును ఇవ్వాలని కోరారు. తమ ఇబ్బందుల నివారణకు ఎట్టి అవసర పరిస్థితులనైనా ఎదుర్కొనుటకు ఉద్యోగులు సిద్ధంగా ఉండాలన్నారు.

తాండూర్‌లో ఆస్తిపన్నుకు వ్యతిరేకంగా హర్తాళం

హైద్రాబాద్, జనవరి 12

1956 జనవరి మొదటి తేదీనుండి ఆస్తిపన్ను వసూలు చేయుటకు తాండూర్ మునిసిపాలిటీ నిర్ణయించడం వల్ల ఈ నెల 10వ తేదీన తాండూర్‌లో పూర్తి హర్తాళం జరిగినది.

ఆ రోజు సినిమాలుగూడా మూసి ఉన్నవి. పట్టణ ప్రధాన వీధులగుండా పెద్ద ఊరేగింపు తీయబడినది. తర్వాత ఊరేగింపుదారులు మునిసిపల్ చైర్మన్‌ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను కలసి ఆస్తిపన్నును ఈవిధంగా వసూలు చేయరాదని తమ ఆక్షేపణను తెలుపుకొన్నారు సాయంత్రం జరిగిన బహిరంగసభలో మునిసిపాలిటీ ఆస్తిపన్ను వసూలును ఆపుచేయాలని ఆస్తిపన్నును తిరిగి మదింపు చేయాలని కోరబడినది.

.....

పెద్దముద్దునూరు గ్రామములో శివ ప్రతిష్ఠ

నాగర్‌కర్నూలు, జన 12

మహబూబ్‌నగర్ జిల్లాలోని పెద్దముద్దునూరు గ్రామమున ఈనెల మొదటివారమున ప్రజలు శివ ప్రతిష్ఠ గావించి సప్తాహముచేసి దైవ చింతను వెల్లడిచేసిరి. చుట్టుపక్కల గ్రామస్థులు విచ్చేసి 5రోజులు రాత్రింబవళ్ళు భజన గావించి ఈకార్యక్రమమును దిగ్విజయముచేసిరి. ఈప్రతిష్ఠా కార్యక్రమానికి దాదాపు 4 వేల రూ॥ లు ఖర్చయ్యెను. గ్రామ పట్వారీ రంగారావు, పోలీస్‌పటేలు, మాలిపటేలు గోపాల్ రావు, రామ్‌రావు, మరియు ఇతర పెద్దలు, ముద్దుల్ రావు, కృష్ణారావు, పాపుకార్లు పోల బాలయ్య, నారాయణ, శంభు లింగయ్య. అర్థం మల్లయ్య మరియు ఇతర పాపుకార్లు చాలా తోడ్పడిరి. మరియు ఈ గ్రామ ప్రజలు పాఠశాలభవనమును నిర్మించు ఉద్దేశముతో చందాలు ప్రోగు చేయుచున్నారు.

—....

దేశిరాజు రామకోటేశ్వర రావుగారి సహాయతానిధి

హైద్రాబాదు, జనవరి 12

శ్రీ దేశిరాజు రామకోటేశ్వర రావుగారి సహాయార్థమై వారి విద్యార్థులను మరియు స్నేహితులను గురుదక్షిణ పత్రముల ప్రకటనము ద్వారా ఆర్థిక సహాయము అభ్యర్థించి యుంటిమి. తత్ఫలితముగా రు. 556-4-0 ప్రోగయినవి. కరపత్రములు పోస్టేజికి మనియార్డరుసుంకములకై మొత్తం రు. 29-8-0 వ్యయమైనవి. శ్రీ రామకోటేశ్వర రావుగారికి రు 500-0-0 అందజేయనైనవి. ఇంకను 28-12-0 మిగిలినవి. మరికొంతడబ్బు ప్రోగుచేసి వారికిసమర్పించుకొనబడునని శ్రీయుతులు వి. రామరాజు, కె. లక్ష్మణరావు గారలు తెలుపుచున్నారు.



ప్రాణాపాయంలో ఉన్నవారిని సంరక్షించడంలో నైపుణ్యం, ధైర్యం స్థయిర్యం, ధర్మ నిర్వహణదీక్ష ప్రదర్శించే పోలీసులకు ప్రధానమంత్రి పోలీసు పతకం "అనేపేర పతకాలను బహూకరించే ఏర్పాటును ఇండియా ప్రభుత్వం ఈమధ్య చేసింది. రాజస్థాన్ గవర్నరు శ్రీ గురుముఖ నిహాల్ సింగ్ జయపూర్‌లో జరిగిన 6 వ అఖిలభారత పోలీసు పతకాలను అర్హులైన 8 గురికి ప్రథమ పర్యాయంగా పంచిపెట్టారు-ఇందులో ముగ్గురు ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు; మిగతా అయిదుగురు ఆంధ్రప్రదేశ్, బీహార్, సీమన్ కేంద్ర రిజర్వు పోలీసు. మధ్యప్రదేశ్, మద్రాసులకు చెందినవారు-

టిటో భారతదేశ పర్యటన

ప్రాధాన్యంకలదిగా బెల్‌గ్రేడ్ పత్రిక వ్యాఖ్య

బెల్‌గ్రేడ్, జన 12

భారత రాజధాని ఢిల్లికి రేపు చేరనున్న యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోను గురించిన వార్తను స్థానిక ప్రముఖ వార్తాపత్రిక పాలిటికా ప్రకటిస్తూ సంపాదకీయవ్యాఖ్యలో టిటో ఇండియా పర్యటన చాల ప్రాధాన్యమైనదని వ్రాసింది. నెహ్రూ-టిటో చర్చలలో అంతర్జాతీయ సమస్యలకే కాక పరస్పర సంబంధాల అభివృద్ధినిగురించి కూడా అవకాశంఉండగలదని ఆపత్రిక వ్రాసింది.

వర్తమాన ప్రపంచ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం లభించేట్లు నాయకులిద్దరూ సమాలోచిస్తారన్న విశ్వాసం పత్రిక సంపాదకీయములో వెల్లడించబడింది.

పొలిటికా పత్రిక మొదటి పేజీ పతాకశీర్షికలో "సమున్నత గౌరవముతో ప్రెసిడెంటు టిటో స్వాగతానికి న్యూఢిల్లీ సన్నాహాలు" అని వ్రాసింది.

టిటో 10 వారాల ఆసియా పర్యటనపై రేపు ఢిల్లీ చేరుతారు. సిలోన్ ఇథియోపియా, సూడాన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లలో ఆయన పర్యటిస్తాడు. ఇండోనీషియా, బర్మా పర్యటనను ఆయన ముగించారు.

.....

విమాన ప్రమాదంలో 36 మంది మరణం

రియోడిజనేరియో, జన 12

రియో అంతర్జాతీయ విమానాశ్రయంలో పశ్చిమ జర్మనీ విమానము ఒకటి ప్రమాదానికి గురై మంటలలో మండిపోగా 36 గురు చనిపోయారు

మొత్తం వైమానికులు పదిమంది లో ముగ్గురుమాత్రమేబ్రతుకగలిగారు చనిపోయిన వారిలో రియోడిజనేరియోలోని రాయిటర్ విలేఖరి కూడ ఉన్నాడు.

గత 12 దినాలలో యీ విమానాశ్రయంలో ఇది మూడోవిమానప్రమాదం. డిసెంబరు 30న ఒక బెల్జియన్ విమానం ప్రమాదంలో చిక్కినందున 20 మంది చనిపోయారు. గత మంగళవారమే మరోవిమానం గాలివానవల్ల ప్రక్కనేగల సముద్రంలో పడిపోయింది. అందులో ప్రయాణీకులెవరూ లేనందున ప్రాణనష్టం జరుగలేదు.

.....

కాంగ్రెసు అధ్యక్షతకు శ్రీమతి ఇందిరా గాంధీ?

అకయంకర్‌నగర్, జన 12

కాంగ్రెసు అధ్యక్షుడుగా రాజీనామా యిచ్చిన శ్రీ యు.ఎన్-ఢేబర్ స్థానానికి ఎవరిని ఎన్నుకోవాలా అన్న సమస్యమీద గతరాత్రి అగ్ర నాయకులంతా చర్చలుజరిపినట్లు తెలుస్తున్నది. చర్చలలో శ్రీ ఢేబర్, శ్రీ నెహ్రూ శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి పాల్గొన్నారు.

రెండు మూడు పేర్లను గురించి ఆలోచించిన తరువాత చివరకు శ్రీమతి ఇందిరాగాంధి అభ్యర్థిత్వానికి అంగీకరింప జేయాలని ఏకగ్రీవంగా అందరూ భావించినట్లు తెలుస్తున్నది.

—...

విద్యార్థులకు అవార్డుల బహూకరణ

కేంద్ర విద్యామంత్రాంగ పథకం

న్యూఢిల్లీ, జన 12

ఉపాధ్యాయుల సంఘానికి చేస్తున్న సేవను గురిస్తూ వారి సాంఘిక ప్రతిపత్తిని పెంచిచే ఉద్దేశముతో వారికి జాతీయ అవార్డుల బహూకరించే స్కీమును ఒక కేంద్ర విద్యామంత్రాంగం రూపొందించింది.

ఈస్కీము క్రింద ప్రాథమిక సెకండరీ స్కూళ్ల ఉపాధ్యాయులకు సమానంగా 32 అవార్డులు వ్యవబడుతాయి ప్రతి అవార్డుకు రు. 00 లు నగదు బహుమతి, ఒక మెరిట్ సర్టిఫికెట్ ఇవ్వబడుతాయి. దేశపుటన్నిప్రాంతాలనుండి ఉపాధ్యాయులు సెలెక్టు చేసుకొనబడుతారు. ప్రతిరాష్ట్రానికి ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున అవార్డులు ఇవ్వబడుతవి. మిగతవి కేంద్ర ప్రాంతాలకు ఇవ్వబడుతవి.

ఈ సంవత్సరపు అవార్డు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఢిల్లీలోని విజ్ఞానభవనంలో యీల 25న ఏర్పరచబడే ప్రత్యేక కార్యక్రమంలో ఇవ్వబడుతవి-

ఉపాధ్యాయులకు కొంత వరకూ లాభం చేకూరింది

పేకమిటీ నివేదికను గురించి గుంటూరు సభలో ఆర్థిక మంత్రి వివరణ

(స్వ. వి.)

గుంటూరు, జన 12

"అత్యధిక సంఖ్యాకులకు లాభము చేకూరాలి అని ప్రయత్నం చేస్తున్నపుడు ఆ లాభం అనేది తక్కువగానేఉంటుంది. ఉండకతప్పదుగూడా ఏ ఒక్కరినో దృష్టిలో పెట్టుకొని పని చేయటం గాదు. సమష్టిగా ఆలోచించి పనిచేయాలి. మీ ఉపాధ్యాయులకు కొంతవరకు లాభం చేకూరిందనే నా భావం. కమిటీ రిపోర్టు జాగ్రత్తగా చదువండి. ఇప్పుడిచ్చేదానికన్నా ఎవరికీ తక్కువవాడు" అని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గుంటూరు పట్టణ ప్రాథమికోపాధ్యాయ కమిటి చతుర్థ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

శ్రీ వున్నవ చింపయ్య [జిల్లా కాంగ్రెసుకమిటి అధ్యక్షులు] సభాధ్యక్షత వహించారు.

రాష్ట్ర కమిటి అధ్యక్షులుగా గోవరాజు రామచంద్రరావు మంత్రికి స్వాగతం చెప్పారు.

పట్టణ ఉపాధ్యాయ కమిటి తరపున, పట్టణ మునిసిపల్ ఉపాధ్యాయ సంఘంతరపున మంత్రికి వినతిపత్రాలు సమర్పించబడినవి.

మూడు సంవత్సరాలకొక ఇంక్రిమెంటు చొప్పున ఇప్పించుమనీ, ఇంటి అద్దె అలవెన్సును తీసివేయవలదనీ, పెన్‌షను విధానాన్ని మద్దాసుప్రభుత్వంవారివలె ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు గూడా అమలుజరుపాలనీ వినతి పత్రాలలో తెలియజేయ బడినది.

శ్రీ మంతెన వెంకట్‌రాజు [ఎం. ఎల్. ఏ] మాట్లాడుతూ, ఉద్యోగులకు వేతనాలు పెంచటంవలన ప్రభుత్వానికి అదనంగా పెరిగిన నాలుగున్నర కోట్ల రూపాయలు ఎక్కడనుంచి తేవాలి అన్నది. ఈవాడొక కొత్త సమస్యగా అయిదేండ్లదాకనీ, దాని పరిష్కారానికై అదనపు పన్నుల భారం తప్పదనీ, అన్నారు.

శ్రీ బి. సత్యనారాయణ పద్యాలు చదివారు.

అనంతరం మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూఇలాఅన్నారు:

"జీతాలు పెంచే సమస్యను పార్టీ సమస్యగాకుండా ప్రభుత్వసమస్యగాకుండా మనరాష్ట్రాన్ని ఆలోచించి, అమలు పరచటానికి వీలయిన విధంగా సిఫార్సులు చేయుమని ముఖ్యమంత్రి ఆదేశించారు. దాని ప్రకారం ఎన్నో రోజులు శ్రమపడి అత్యధిక సంఖ్యాకులకు ఉన్నంతవరకు మేలు చేకూర్చాలనే భావంతోనే పనిచేశాం. మా నివేదికను జాగ్రత్తగా చదివితే మీరంటున్నట్లు కోటిరూపాయలో కోటిన్నర రూపాయలోగాక, ఇంకా అధికంగానే ప్రభుత్వానికి అదనపు భారం తగులుతుంది. మా లెక్క ప్రకారం 4న్నర కోట్లు అధికంగా భరించాల్సి వస్తుంది. కానీ తీరా జీతాలను మా సిఫార్సుల ప్రకారం ఇవ్వ వచ్చేవాటికి కొద్దోగొప్పో తేడా ఉండవచ్చు.

ఈ ఖర్చులో కేంద్రం నుంచి మనకు వచ్చే సహాయం 50 లక్షల రూపాయిలు. మిగతాది అంతా మనమే భరించుకోవాలి. ఈ ఖర్చు అంతా ఎక్కడనుంచి తీసికొని రావాలనో ఆలోచించండి. ఎవరికివారు ఆలోచించిన, సమష్టి శ్రేయస్సు దృష్ట్యా ఆలోచించండి. బాధ్యతతో గూడా మీరు ఆలోచించాలి. ఇవన్నీ గాక మనకు భరించగలశక్తి గూడా ఉండాలి. అదిలేకపోయినాక మనం ఎంత కాలమని అప్పులుతేగలం? ఎన్నిపన్నులని వేయగలం? ఈ రకమైన సాధక బాధకాలన్నీ ఆలోచించి మేముచేయగల సాయం చేశాం. ఏదయినప్పటికీ ఇప్పటికన్నా, ఇకముందు కొద్దోగొప్పోఉద్యోగులందరికి మేలుచేకూరుతుందనేది సత్యం. 10 సంవత్సరాల సర్వీస్ ఉండేవారికి 8 ఇంక్రిమెంట్లు వస్తవి- అది న్యాయమైనది- అనంతరం తేనీటివిందు జరిగింది-

శ్రీ గోపరాజు రామచంద్రరావు (ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ ఉపాధ్యాయ కమిటీ అధ్యక్షులు) వందన సమర్పణతో సభ ముగిసింది.

నూతన సంవత్సరానికి గుంటూరు పట్టణ ప్రాథమికోపాధ్యాయ కమిటి అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ మహమ్మద్ బేగ్, ఎం- ఆనందం ఎన్నుకోబడ్డారు.

.....

బాలల ర్యాలీలో ప్రధాని నెహ్రూ

నాగపూర్, జన 12

ఈఉదయం కస్తూర్బాంద్ పార్కులో భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేతృత్వంలో మూడువేలమంది ప్రాథమిక పాఠశాలల పిల్లలు వ్యాయామ ప్రదర్శనలు, నృత్యప్రదర్శనలు జరిపి ఆలరించారు- నాగపూర్ కార్పొరేషన్ ఏర్పరచిన యీ ఉత్సవానికి నగరంలోని 40 వేలమంది బాలబాలికలు హాజరయ్యారు- ప్రధాని యీ ప్రదర్శనలను మెచ్చుకొని చప్పట్లు చరిచారు-

తన ఏడురోజుల మజాంలో ప్రధాని నెహ్రూ నేడు తుది కార్యక్రమంగా నాగపూర్ ప్రదేశ్ భారత సేవక సమాజం నిర్వహిస్తున్న తుయానంతర సంక్షేమ కేంద్రాన్ని దర్శించారు- ఈ కేంద్రంలో తుయవిముక్తులైన రోగులు తమ జీవనోపాధికై కొలిపాటి చేతివృత్తులనుఅవలంబిస్తున్నారు- ఇటువంటి కృషినే భారత సేవక సమాజం వారు ఇతర ప్రాంతాలకు విస్తరింపజేయాలని శ్రీ నెహ్రూ కోరారు-

ఇక్కడ ప్రసంగిస్తుండగా ప్రధాని నెహ్రూ గొంతుబొంగురుపోయింది- గతరాత్రి కాంగ్రెసు మహాసభాస్థలంలో జనం విరుగ ద్రొక్కుకొని వేదికపై పడుతుండగా వారిని వారించడానికి అరిచేసరికి గొంతు ఇలా అయిందని నెహ్రూ పేర్కొన్నారు-

ఆయన నేడు విదర్భ చేనేత సహకార సంఘాన్ని కూడా సందర్శించారు-

రామ్‌నాడు జిల్లా కలహాల కేసు

ఐదుగురికి ఉరిశిక్ష ఇతరులకు వేరే శిక్షలు

పుదుకోట్టై, జన 12

ఆరుంగులమ్ దొమ్మీకేసులో రామనాథపురం సెకండ్ అడిషనల్ సెషన్స్ జడ్జి రామకృష్ణ అయ్యర్ అయిదుగురికి ఉరిశిక్షలను, మరో పదముగ్గురికి కఠిన శిక్షలను విధించారు, 1957 లో రామ్‌నాడ్ జిల్లాలో జరిగిన కలహాల ఫలితంగా ఆ ప్రాంత హరిజన నాయకుడు ఇమ్మానుయ్యల్ హత్య చేయబడినాడు. ప్రాసిక్యూషన్ వాదాన్ని అనుసరించి ఆరుగులమ్ హరిజనులు తేవార్లు కారలతో 1957 సెప్టెంబర్ 18వ తేదీన దాడిచేశారు. దీనిలో ఆరుగురు మొగవారు ముగ్గురు బాలికలు మరణించారు. చాలా గుడిసెలు ధ్వంసం చేయబడినవి. ఈ కేసులో మొత్తం ముప్పదిమంది విచారింపబడినారు.

లేఖావళి

మొగిలిగిడ్డ హైస్కూలులో విచిత్ర పరీక్షలు

అయ్యా!

మొగిలిగిడ్డ హైస్కూలులో అర్ధవార్షిక పరీక్షలు ఆరంభమయాయి- ఒక్కొక్క హాలుకు ఇద్దరిద్దరు గార్డుల చొప్పున ఉంటున్నారు. మధ్యమధ్య ఛీఫ్ గార్డుకూడా ఆకస్మికంగా పర్యవేక్షణ చేస్తుంటారు- ప్రతి విద్యార్థి దగ్గర ఒక్కొక్క రూపాయి పన్నెండు అణాలు పరీక్ష ఫీజు వసూలు చేశారు. రెండు మూడు వందలైనా వసూలైయుంటాయి- పేపరు సైజ్లో స్టయిలు పైన తీశారు- "ప్రింటు సరిగాలేదని, యింకొక టివ్వమని" ఏ విద్యార్థి అయినా అడిగాడా "ఇంకొకటి అంతకు హీనమైనది దొరుకుతుంది అపుడు బొబ్బలెత్తాడవని" గార్డులనుండి జవాబు వస్తూన్నది- పక్కవాడి దగ్గర సరిగా నుంచేమోనని అడిగాడా? అతడు పరీక్షా నియమాలను ఉల్లంఘించిన నేరమునకు పాత్రుడవుతాడు-

"డిసిప్లీన్, డిసిప్లీన్" అనే ఆర్డర్సు పిల్లలపైన—ఉపాధ్యాయులు ఎంతైనా ఉపయోగిస్తారు— కాని ఆ డిసిప్లీన్ ఉపాధ్యాయులకు మట్టుకు అవసరము లేదా? అన్ని ప

వాస్‌గాక్ సిరప్

ఈపరి రిత్తులకు బలవర్ధక టానిక్ (లంగ్ టానిక్). వాస్‌గాక్, దగ్గు, రొమ్ముపడిశెములకు తగినదని ఋజువుపర్చబడినది. అంతేగాక హృద్యమైన పెప్‌టాసిస్ వ్యాధికి కూడ ఉపయుక్తమైనది. శక్తికలందరి సహజ సంరక్షకములను బలపర్చును మరియు ఈపరిత్తులు, గుండెయందరి బారలను నిరోధించును.

నిర్మాతలు:
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్,
హైదరాబాద్-దక్కన్.

HC-40

నేడు 2-45 గం॥ నుండి

సెలెక్టు టాకీస్ - బొల్లారంలో

ప్రారంభం.

శరత్ ఫిల్మ్స్

* పులి చేసిన పెళ్లి *

నేడు ఆటలు: 3 2-45,6-0, 9-30 గం॥

మరియు అశోక్ - నిజామాబాద్. రోజ్ - కరీంనగర్.

హనుమాన్ - మహబూబ్‌నగర్.

(Cima) (పూర్తి విడుదల.)

మహత్తరమైన 4 వ వారము

Cecil B DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

నేడు, రేపు 3 ఆటలు: ఉ॥ 10-15, 5-0, 9-15 గం॥

నేటి ధరలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్.

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ 4412.

హైదరాబాదు, జనవరి 12

120 శేర్లు. వల్ల ఒక్కంటికి

కొర్రలియ్యం	50-0-0 51-0-
నెంబర్లు కొ॥	52-0-0 54--0
సాంబర్లు పా॥	66-0-0 68-0-0
కొత్తసాంబార్లు	53-0-0 55-0-0
కూకలు	32-0-0 34-0-0
వరంగల్ సాం॥పా	68-8-0 71-8-0
కందులుపెద్దవి కొ॥	65-0-0 68-8-0
కందులుచిన్నవి కొ॥	60-0-0 63-0-0
మినుములు	52-0-0 55-0-0
సెనగలు కొ॥	70-0-0 71-0-0
తెల్లం	36-0-0 42-0-0
పెసర్లు కొ॥	56-0-0 60-0-0
తెల్లజొన్నలు	38-0-0 41-0-0
పచ్చజొన్నలు	33-0-0 34-0-0
మిరపకాయలు	120-0-0 180-0-0
పసుపు	66-0-0 50-0-0
పుల్లిగడ్డ కొ॥	19-0-0 24-0-0
చింతపండు కొ॥	60-0-0 79-0-0
నల్లవులువలు	30-0-0 30-12-0
తెల్లనువ్వులు	85-0-0 105-0-0
సర్దలు	38-0-0 42-0-0
పెద్ద కందిపప్పు	92-0-0 98-0-0
చిన్న కందిపప్పు	88-0-0
సెనగపప్పు	88-0-0
పెసరపప్పు	82-0-0 88-0-0
మినుపపప్పు	70-0-0
లంకపిండి	74-0-0 75-0-0
ఆముదాలు	57-10-0
ఇలాయితికాయ చి॥	50-0-0 52-0-0
యెర్రనువ్వులు	91-0-0 92-0-0
యెర్రలొబ్బర్లు	89-0-0
పాలకులు బియ్యం	50-0-0 52-0-0

12 శేర్ల మణుగు

అల్లం	4-0-0 8-14-0
యెల్లిగడ్డ	13-9-0 14-8-0
పల్కునూనె	15-12-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును

వైదిక, సాంస్కృతిక సప్తాహము

(స్వ. వి)

మంథెన, జనవరి 12

ఈనెల తొలివారంలో శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయములో నిర్వహింపబడిన వైదిక, సాంస్కృతిక కార్యక్రమము ఈ గ్రామములో నూతన చైతన్యమును కలిగించినది. వేదఘోషలతో తొలిరోజు కార్యక్రమము ప్రారంభింపబడెను. శ్రీ గొలుగుల మల్లన్నశాస్త్రి భాగవత సప్తాహ పారాయణమును మొదలిడిరి. మరునాటి కార్యక్రమము 'శాస్త్రపరిచయము'తో ప్రారంభమయిన సందర్భమున స్థానిక పండితులు వైదిక వాఙ్మయములో వివిధ శాస్త్రముల ప్రాముఖ్యమును గూర్చి తమఅమూల్యాభిప్రాయముల తెలిపిరి. మూడవ రోజు శ్రీ వేంకటరాజన్న అవధానిగారి అధ్యక్షతన జరిగిన సమావేశములో 'భక్తి, ముక్తి' అను విషయమై త్రియుతులు ఎం. శంకర్రావు, జి. రాజేశ్వరరావు, యస్. లక్ష్మీనారాయణ మరియు కె. మురళిగార లుపన్యసించిరి. అధ్యక్షోపన్యాసములో జీవితపు భౌతిక, ఆధ్యాత్మిక విలువల పరస్పర సంబంధము గూర్చి తెలుప బడెను. మఱుసటిరోజు ఏర్పరుపబడిన కవిసమ్మేళనములో శ్రీ గంగా రాజేశ్వరరావుగారి అధ్యక్షతన స్థానిక యువకవులగు త్రియుతులు జనార్దన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసాచారి, కాచేసీతారాం కొమరవెల్లి రామయ్య, రామయ్యగుప్త, గంగా కృష్ణయ్య మున్నగు వారలు పాల్గొనిన తరువాత శ్రీ కె. విస్సయ్యగారు కార్యవర్గ పక్షమున కృతజ్ఞతల సమర్పించిరి. బదవనాడు శ్రీ సి. రాంనాథ్‌గారి అధ్యక్షతన ఏర్పరచిన సంగీత సమ్మేళనములో త్రియుతులు శ్రీనివాసాచారి, ఎం. రాధాకృష్ణయ్య, రంగిచంటయ్య, దూలం సిద్ధాంతి, మల్లన్నశాస్త్రి, గొల్లుల రాజయ్య, నరహరి, లక్ష్మీనారాయణ, మెట్టయ్య కాచేగారలు గాత్ర, వాద్య సంగీతములలోగల తమ నైపుణిని ప్రదర్శించిరి. ఆఖరోజు యథాప్రకారము భాగవత పారాయణము జరిగిన పిదప భగద్భక్తులు శాస్త్రీయముగ భజనలు పాడిరి. రాత్రి జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థులు 'ధ్రువచరిత్ర' యను నాటకమును శ్రీ ఆర్ - మురళిగారి పర్యవేక్షణలో ప్రదర్శించిరి. 7వ జనవరినాడు భాగవత పారాయణము సమాప్తి చేయబడి, శ్రోతలకు తీర్థప్రసాదము లీయబడెను. రాత్రి శ్రీ గంగా రాజేశ్వరరావు. ఎం-ఎ-బి-ఎడ్ గారు 'ధృవపాఖ్యానమ'ను హరికథా కాలక్షేపము చేసిరి. ఈ సందర్భమున అన్నదానముగూడ జరుపబడినది. ఈ ఏడు రోజుల సుదీర్ఘ కార్యక్రమము జయప్రద మొనరించుటలో సహకరించిన శ్రీ జి- రాజేశ్వరరావు, పి-రాజేశ్వరరావుగారలకును, తదితర కార్యకర్తలకును శ్రీ కుందారపు విస్సయ్య, కార్యదర్శి పక్షమున కృతజ్ఞతలర్పింపబడెను.

ఫ్రెండ్స్‌క్లబ్ ఎన్నికలు

4వ జనవరినాడు ఈక్లబ్ యొక్క నూతన సంవత్సరపు కార్యవర్గపు ఎన్నికలు జరుపబడి శ్రీ యుతులు తుల్జాసింగ్ తహసీల్దార్, ఎం- రాధాకృష్ణయ్య, డి-రాజేశ్వరరావు మరియు ఎ- కృష్ణమూర్తి నాజరుగారలు వరుసగా అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి మరియు సం కార్యదర్శులుగా ఎన్నుకొనబడిరి. శ్రీయుతులు లంకా విశ్వనాథం, డాక్టరు మోహన్ రెడ్డి, రాజ్ బాలీసింగ్, సి- సీతారాంరెడ్డి మరియు కృష్ణమూర్తిగారలు కార్యవర్గ సభ్యులుగా ఏర్పరుపబడిరి.

లజపత్ నగర్‌లో బాష్పవాయు ప్రయోగం

హిందూ - సిక్కుకలహ పరిస్థితి

న్యూఢిల్లీ, జన 12

నిన్న సాయింత్రం ఢిల్లీ సమీపంలోని లజపత్‌నగర్‌లో గురుగోవింద సింగ్ జయంతి సందర్భంగా తీయబడిన 2 వేలమందిగల సిక్కుల ఊరేగింపునకు 200 మందిగల హిందువుల గుంపునకుమధ్య కలహం చెచ్చురేగ గలస్థితిలో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఊరేగింపులోని సిక్కులు పంజాబీ రాష్ట్రం జిందాబాద్, మాస్టర్ తారా సింగ్ జిందాబాద్ అని నినాదాలివ్వగా హిందువులు తద్వ్యతిరేక నినాదాలు ఇవ్వడంతో కలహ సూచనలు పొడగట్టాయి.

ఈ కలహ వాతావరణంలో రాళ్లు, ఇటుకలు, లాఠీలు, సోడా బుడ్లు ఉపయోగించబడ్డాయి. పోలీసులు మొదట లాఠీఛార్జి జరిపి 20 బాష్పవాయుగోళాలు వాడారు. ఇరువర్గాలనుండి 12 మంది గాయపడ్డారు.

గత సంవత్సరం కూడా లజపత్ నగర్‌లో ఇలాగే అల్లరి జరిగి ఉంది. ఈప్రాంతంలో 144 వ సెక్షన్ విధించబడింది. రాత్రి 500 మంది పోలీసులు ఈప్రాంతంలో గస్తీ తిరిగారు.

మంత్రుల రాక సందర్భంలో ప్రదర్శనలు

నిర్మల్, బోత్‌లందు కమ్యూనిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థలచే

ఆదిలాబాద్, జనవరి 12

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఇరిగేషన్ మంత్రి జె-వి- నరసింగరావు ఇతర మంత్రులు నిర్మల్ బోత్‌లకు వచ్చినప్పుడు కమ్యూనిస్టుపార్టీ దాని సంబంధ సంస్థలు ఈనెల 5, 6 తేదీలలో ప్రదర్శనల జరిపినవి. నాగపూర్‌లో జరిగిన కాంగ్రెసు సెషన్‌కు వెళ్ళుతూ వీరు ఆదిలాబాద్‌లో కొద్ది సేపుఆగారు.

ఈ జిల్లాలైతుల దుస్థితిని ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి దృష్టికి తెచ్చుటకుగాను ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి. నిర్మల్‌లో ఇరిగేషన్ మంత్రికి మెమోరాండం సమర్పింపబడినది. అందు వాణిజ్య పంటలపై వేయబడిన ప్రత్యేక పన్నును రద్దు చేయాలని ప్రభుత్వ భూములు సేద్యం చేసేవారికి పట్టాహక్కుల ఇవ్వాలని మైనర్ ఇరిగేషన్ పనుల చేపట్టాలని అవినీతిని నిర్మూలించాలని కోరబడినది.

బోత్‌లో దాదాపు 25 వందల రైతులు ఊరేగింపు తీశారు. ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించుటకై గాంధీ విగ్రహంవద్ద ఈ ప్రదర్శకులు శాంతియుతంగా ఆగారు. కాని ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించుటకు వీరికి అవకాశం లభించలేదు.

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్

నూతన కార్యవర్గ ఎన్నిక

హైదరాబాద్, జనవరి 12

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వచ్చే మహాసభ 1960 లో బెంగుళూరులో జరుగుతుంది, పి.డబ్ల్యు.డి. చీఫ్ ఇంజనీర్ యు. జె. భట్ (బొంబాయి) ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ నూతన సంవత్సర అధ్యక్షునిగా ఎన్నికయినారు ఆంధ్రప్రదేశ్ హైవేస్ చీఫ్ ఇంజనీర్ ఎన్. దుర్గారావు బిహార్ పి.డబ్ల్యు.డి. చీఫ్ ఇంజనీర్ బి. ప్రసాద్ మెసర్స్ విలియమ్ జాక్స్‌కు చెందిన ఎల్. ఆర్, పటేల్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు. గౌరవ కార్యదర్శిగా ఎ. జె. డిసోస్టా ఎన్నుకోబడినారు.

తాండూరులో క్వారీ కార్మికుల సమ్మె

ఈనెల 17 నుండి

హైదరాబాద్, జన 12

ఈనెల 17 నుండి తాండూరులో కంకరరాళ్ల కార్మికులు సమ్మె జరుపనున్నందున దానికిముందుగా నిన్నటి నుండి కంకరరాళ్ళ కార్మికులు ఆహేవణ వారాన్ని జరుపుతున్నారు.

జనవరి 16 తో ఈ ఆహేవణవారం పూర్తికాగలదు. సమ్మె జనవరి 17నుండి ప్రారంభమవుతుంది యీ కార్మికుల సంఖ్య 4 వేలవరకు గలదు. కార్మిక సంఘ కార్యదర్శి వి.రామచంద్రయ్య సమ్మె నిర్వహణకుగాను చర్యా కమిటీని ఏర్పరిచారు.

శ్రీకృష్ణమీనన్ చేతికర్రి

మాయం

అళయంకర్‌నగర్, జన 12

నిన్న కాంగ్రెసు మహాసభ సాంస్కృతికోత్సవ కార్యక్రమం సందర్భముగా జరిగిన త్రోక్కులాటలో కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి.కె కృష్ణమీనన్ చేతికర్రి పోయింది.

శ్రీ మీనన్ వేదికకు 50 అడుగుల దూరంలో గల ప్రత్యేకావళూతుల స్థలంలో కూర్చొని ఉండగానే యీ సంఘటన జరిగింది.

రాజధానిలో శాశ్వత ప్రదర్శనం ఏర్పాటు

జనవరి 31తో "ఇండియా 1958" ప్రదర్శనం సమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 12

8 నెలలక్రితం న్యూఢిల్లీలోప్రారంభమైన "ఇండియా 1958 ప్రదర్శనం 1959జనవరి31తో సమాప్తంఅవుతుంది. ప్రదర్శన గడువును యింకా పొడిగిస్తే ప్రదర్శకులకు చాలా ఇబ్బంది కబుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

అయితే న్యూఢిల్లీలో ఒక శాశ్వత ప్రదర్శనను ఏర్పాటు చేయడానికి పథకాలు వేస్తున్నారు. వివిధ వస్తువుల ఎగుమతులకు గల అవకాశాలు, పారిశ్రామిక రంగంలో దేశం సాధించిన పురోగతిని ప్రతిబింబించే విధంగా ఈ ప్రదర్శనం ఏర్పాటుచేస్తారు.

"ఇండియా 1958" ప్రదర్శనానికి ప్రధానమంత్రి ప్రారంభోత్సవం జరిపింది లగాయతు యిప్పటివరకు సుమారు 40 లక్షల మంది ప్రజలు దానిని సందర్శించారు-

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, జనవరి 14

ఉ॥ 6-30 సువ్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఎస్.ఎల్.ఎస్. శాస్త్రి: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-00 కార్మికుల కార్యక్రమము [విజయవాడనుండిరిలే]. 1-30 వాద్య గోష్ఠి: నిలయ విద్వాంసులు 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము; 3-00 సక్కుబాయ్ రేడియో సంక్షిప్త చిత్రము (మద్రాసునుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు,6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్దూ),7-00తె-వా, 7-15 'ఆదాన్ ప్రదాన్' హిందీలో కార్యక్రమము 7-30 మకర సంక్రాంతి ప్రసంగము (మద్రాసునుండి రిలే) 7-40 విరామ సంగీతం [భ], 7-45 ఫిల్ కే మైదాన్ మేం సమీక్ష [ఉర్దూ], 8-00 శాఖో నాటిక [విజయవాడనుండిరిలే] 8-30 [ఢిల్లీనుండి రిలే] 8-50 సుగమసంగీత్ (ఎ.భ) 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 మైసూర్ సదాశివరావు కీర్తనలు 10-00 అంధోని మాధ్యాన్: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 గాత్ర సంగీతము [భ] 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

ప్రత్యేకప్రసారము: 3-00 హైదరాబాదు ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00హైద్రాబాద్ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలిత సంగీత్ (ఎ-భ), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు. 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి; వయొలిన్ [హైదరాబాదు నుండి రిలే] 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎం కమలాదేవి, 1-00 కార్మికుల కార్యక్రమము సంక్రాంతి సంబరాలు వినోద కార్యక్రమము 1-30భజన్[భ], రేణుకాసేన్,ప్రతిమా జోస్, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము 3-00 సక్కుబాయ్ రేడియో సంక్షిప్త చిత్రము [మద్రాస్ నుండి రిలే], 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మద్రాస్ బి వలె 7-40 ఫిల్మ్‌సంగీతం (భ), 8-00 శాఖో నాటిక రచన. జి. మారుతీరావు 8-30 ఢిల్లీనుండి ఆంగ్ల ప్రసంగం 8-50 వాద్యసంగీతము [భ], 9-00అం-వా, 9-15 ఎ ఐ ఆర్. వాద్యబృందము 9-30 సంగీత గోష్ఠి నిరాఘాటం శ్రీరామకృష్ణ శాస్త్రి: వయొలిన్, హాజీబు పద్మావతి జి కలీరుదాను: నాదస్వరం 10-00 ఎం కమలాదేవి, 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

చెరువుకట్టతెగి 238 మంది మృతి

స్పెయిన్ గ్రామంలో దుస్సంఘటన

మాడ్రిడ్, జనవరి 12

సానాబ్రియా అను చెరువునకుగల కట్టతెగిపోయినందున నీరు ఉద్ధృతంగా ప్రవహించి రిబడాలగో అనుస్పెయిన్ గ్రామాన్ని ముంపుపాలు కావించిన దుస్సంఘటనలో 182 మంది చనిపోయారు. ఈ గ్రామంలోనే కాక యితరత్రా జరిగిన ప్రాణనష్టం మరో 106గురివరకూ ఉన్నట్లు తేలుతున్నది.

ఈ ప్రమాదం పోర్చుగీసు సరిహద్దులలో జరిగింది.

ప్రకటన

ప్రభుత్వ కాంపౌండర్ల పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థులకు తాత్కాలిక సర్టిఫికేట్లు "డిప్యూటి చైర్‌మన్, బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సు ఫర్ కాంపౌండర్సు (ఆంధ్ర) ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నము" గారి చేత ఆంధ్ర ప్రాంతమునకు చెందినవారికిన్నీ; తెలంగాణమునకు చెందిన అభ్యర్థులకు డిప్యూటి చైర్‌మన్ బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సు, ఫర్ కాంపౌండర్సు (తెలంగాణా) ఉస్మానియా మెడికల్ కాలేజీ హైద్రాబాదువారి చేతను యివ్వబడును.

సదరు సర్టిఫికేటుకొరకు 1 రూపాయి రుసుము చెల్లించవలెను. ఆ రుసుమును ప్రభుత్వ ట్రెజరీలోగాని, లేక స్టేట్ బ్యాంకు బ్రాంచీలలోగాని "XXVII Medical J. Miscellaneous భాతా క్రింద చెల్లించవలెను. చలానా రసీదును తమ అర్జీతోనేవో, తమ ప్రాంతమునకుచెందిన డిప్యూటి చైర్‌మన్‌గారికి పంపుకోవలెను.

కె. ఎన్. రావు,
చైర్‌మన్.

హైదరాబాదు 2-1-59 — బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సు, ఫర్ కాంపౌండర్సు, ఆంధ్రప్రదేశ్ మరియు డైరెక్టరు మెడికల్ సర్వీసెస్.

చూచుట మరువకండి

ఆబిడ్ రోడ్‌లో మూసా భవనమందు

గొప్ప వేలం పాట

1959 జనవరి 18 వ తేదీ (ఆదివారము)

హైద్రాబాద్ నవాబుల భవనములనుండి క్యూరియోస్, పాతవైనాపాలరాతి విగ్రహములు, కంచు విగ్రహములు, ఒక్కొక్కటి 12 మందికి సరిపోవు 7 ఇంగ్లీషు డిన్నర్ సెట్లు, కట్లరి, గాజుసామాను, ఇ. పి. సామానులు, పర్షియన్ అండ్ ఇంగ్లీషు కార్పెట్లు, విద్యుచ్ఛక్తి చే నడుపు టేబిల్ అండ్ పెడస్టల్ ఫ్యానులు, రిఫ్రిజిరేటర్లు, పియానోలు, ఇంకా చాలా యితర సామానులు, ఇవిగాక డ్రాయింగ్, డైనింగ్, పడకగది, ఆఫీసు గదులకు పనికివచ్చు సామగ్రి.

జనవరి 16, 17 వ తేదీలలో వస్తువులు తనిఖీ చేయవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,

ఆక్షనీర్స్, మూసాబిల్డింగ్, ఆబిడ్ రోడ్, హైద్రాబాద్.

నేటి రాత్రి — నేటి రాత్రి

శేఖర్ వారి

* ఆఖరిదాన్ *

తా॥ నూతన్, శేఖర్, జానీవాకర్, సుభాషోటి, జీవన్.

దర్శకత్వం: మహేష్‌కాల్. సంగీతం: మదన్ మోహన్.

జమ్ ఉద్ - హైద్రాబాద్

అలంకార్ & కమల్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-15; 6-15; 9-30

డిస్ట్రిబ్యూటర్స్: రషీద్ మెహత & కంపెని

PEARL

అద్భుతమైన 4 వ సంయుక్త వారము.

పారిజాత పిక్చర్స్ వారి

* ఫిర్ సుభహ్ హోగి *

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచట్నీస్, జగదీష్‌సేఠి,

రెండు థియేటర్లయందు ఉ॥ 10-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు మరియు ఆటలసమయంలో హెచ్చుతరగతులకుఅడ్వాన్సుబుకింగ్.

నేడు సా॥ 8-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.

రాయల్ & లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

రేపు సా॥ 3-30 నుండి ప్రారంభము

ప్రభా పిక్చర్స్

"హరిశ్చంద్ర"

తా॥ సాహుమోదక్, సులోచన, కన్హయలాల్, నిరంజన్‌శర్మ, సూర్యకాంత్, సంకిదాస్, రుక్సానా, కాంచన్‌మాల, చేతన్‌కుమార్.

దర్శకత్వం: ధీరూభాయ్ దేశాయ్. సంగీతం: సుశంత్ బెనర్జి.

ప్రభాత్ & ? ? ?

హైద్రాబాద్. సికింద్రాబాదు.

(Trupix) జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

అద్భుతమైన 8 వ సంయుక్త వారము

జయంతీ వారి

పెళ్లినాటి ప్రమాణాలు

[తెలుగు]

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి, యస్. వి. రంగారావు,

దీపక్‌మహల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-0 & 9-15 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్.

(Cima) నవయుగ రిలీజ్.

అద్భుతమైన 6 వ సంయుక్తవారము

భాస్కర్ ప్రొడక్షన్స్

* పార్వతీకల్యాణం *

సాగర్ రాజేశ్వర్

హైద్రాబాదు సికింద్రాబాదు

నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.

మరియు మార్కండేయ - వరంగల్.

(Trupix) (ఫిమ్రియారిలీజ్)

సూర్యునిచుట్టూ ప్రథమ కృత్రిమ గ్రహం ప్రదక్షిణ

మాస్కో, జనవరి 12

సౌరకూటమి యొక్క మొట్ట మొదటి కృత్రిమ గ్రహం ఈ నెల 7వ తేదీన దాని కక్ష్యలో ప్రవేశించింది.

జనవరి 2వ తేదీన మాస్కో కాల మానం సాయంత్రం 8 గంటలకు [భారత కాలమానం 10-32 సాయంత్రం] ఎగురవేయబడిన రాకెట్ రోదసిలో మొత్తం 14,500,000 కిలో మీటర్ల దూరము, భూమండలము నుండి 1,000,000 కిలో మీటర్ల దూరము పయనించింది. రోదసిలో భూమండలము, కృత్రిమ గ్రహము ఇప్పుడు ఒకదానినుండి మరొకటి మరీ దూరమై పోతున్నాయి.

ఈ పదవగ్రహం భూమికంటే అంగారక గ్రహానికి యెక్కువ సమీపంలో ఉంటుంది రోదసీయాన ద్వితీయ వేగంకంటే మించిన వేగంతో అది ఎగురవేయబడడం వల్ల ఇలా జరుగుతున్నది. అయినప్పటికీ భూమి, కృత్రిమ గ్రహమూ ఒకప్పుడు చాలా సమీపానికి చేరుకొనవచ్చునని, అటువంటప్పుడు భూమండలం నుండి కృత్రిమ గ్రహాన్ని పరిశోధించ వచ్చునని సోవియటు విజ్ఞాన శాస్త్రవేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

సరిగా వారం తర్వాత జనవరి 14వ తేదీన, మొట్టమొదటి కృత్రిమగ్రహం సూర్యమండలానికి సమీప స్థాయికి, అనగా అతి సమీప స్థాయికి (148,400,000 కిలో మీటర్లు) చేరుకొంటుంది. ఆ సమయంలో అది అత్యధిక వేగంతో సెకండుకు 22 కిలో మీటర్ల వేగంతో పయనిస్తుంది. రాకెటు సూర్యమండలం నుండి ఉచ్చస్థాయిలో ఉన్నప్పుడు, అనగా అతి దూర స్థాయిలో ఉన్నప్పుడు దానివేగం సగటున సెకండుకు 27 కిలోమీటర్ల 750 మీటర్ల వేగానికి తగ్గిపోతుంది.

చంద్రమండలం వైపుకు రాకెటు విసరబడినకాలం కొన్ని కారణాల ననుసరించే నిర్ణయింప బడింది. జనవరి మాసపు ప్రారంభ దినాల్లో చంద్రమండలం భూమికి అతి సమీప స్థాయికి [368,000 కిలో మీటర్లు] వస్తుంది. ఇది చాంద్రమాన మాసం యొక్క అంతిమ చతుర్థాంశం. అప్పుడు చంద్రమండలం యొక్క మార్గంలోకి సెకండుకు 30 కిలోమీటర్ల వేగంతో వస్తుంది. ఈ విధంగా, రాకెటు భూమి సూర్యునిచుట్టూ తిరుగుతున్న మార్గంలోనే యెగురవేయబడి. రోదసీయాన ద్వితీయ వేగంకంటే అధికంగా సెకండుకు 30 కిలోమీటర్ల వేగాన్ని పొందినది.

ఎగురవేయబడవలసిన సమయమూ దిశగూడా కొన్ని కారణాల ననుసరించే నిర్ణయింప బడ్డాయి. చంద్రుడు తూర్పున ఉదయించడానికి కొద్దిగా ముందు రాకెటు యెగురవేయబడింది. అందువల్ల ఆ దిశలో ఎగురవేయబడిన రాకెట్టు భూమితనచుట్టూ తాను తన అక్షంపైన తిరిగే వేగం ద్వారా మరికొంత వేగాన్ని పొందినది.

Dr S. M. LUQMAN

డా॥ ఎస్. ఎమ్. లుఖ్మాన్

శాస్త్ర సమ్మతమైన, ఖచ్చితమైన కంటి చికిత్సకు, ఇతరకంటి అవసరాలను తీర్చుటకు ఆంధ్ర ప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.

జనత ఆప్టీషియన్స్

ప్రొప్రయిటర్; ఎస్. ఎమ్. లుఖ్మాన్
నిజాంపాహిరోడ్, ఫోన్: 5141,
వారితో సంప్రదించండి
శాఖ: పాత ప్రదర్శనశాల
సుల్తాన్ బజార్
హైదరాబాద్- ఫోన్ నెం: 5277

శ్రవ్య దృశ్య విద్యా విధానం అభివృద్ధి

జాతీయ సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, జనవరి 12

జాతీయ శ్రవ్య, దృశ్య విద్యా సంస్థను స్థాపించాలన్న పథకాన్ని శ్రవ్య, దృశ్య విద్యా విధాన జాతీయ సంఘం ఆమోదించింది. రెండురోజులపాటు జరిగిన ఆ సంఘం సమావేశానికి దీనిఅధ్యక్షుడూ, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి అయిన శ్రీ ఆర్. పి. నాయర్ అధ్యక్షత వహించారు.

దేశంలో విద్యా వ్యాప్తికి విరివిగా శ్రవ్య, దృశ్య విద్యాలోధన పరికరాలను ఉపయోగిస్తూ వాటి వాడకాన్ని ప్రోత్సహించాలని కూడా యీ సంఘం సిఫార్సుచేసింది.

ఇప్పుడు స్థాపించ తలపెట్టిన యీ జాతీయ సంస్థ శ్రవ్య, దృశ్య విద్యా రంగంలో అధ్యాపకులకు శిక్షణ సౌకర్యాలు కల్పిస్తుంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ తలపెట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమంలో యీ సంస్థ స్థాపన కూడా ఒకభాగం.

శ్రవ్య, దృశ్య విద్యా విధానంలో భాగంగా చిన్నచిన్న ఫిల్ముల నిర్మించడంలో పరిశోధనలు సాగించేందుకు అధ్యాపక శిక్షణ కళాశాలల విద్యార్థులను ప్రోత్సహించాలని కూడా ఈ సంఘం సిఫార్సు చేసింది. ఇంతవరకూ, శ్రవ్య, దృశ్య విద్యా రంగంలో పరిశోధనలు సాగించిన వారిపేర్ల జాబితాను రూపొందించాలని కూడా ఈ సంఘం నిర్ణయించింది.

శ్రవ్య, దృశ్య విద్యా రంగంలో తాము సాధించిన పురోగతిని వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన నివేదికలను యీ సంఘం పరిశీలించి, ఇంకా నిబ్బంది శిక్షణ కార్యక్రమాలపట్ల యితోధిక శ్రద్ధవహించాలని పేర్కొన్నది, ఇంకా యింతవరకూ రాష్ట్ర శ్రవ్య, దృశ్య విద్యా సంఘాలను ఏర్పరచి రాష్ట్రప్రభుత్వాలు త్వరలోనే వాటిని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని యీ సంఘం సూచించింది.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో శ్రవ్య, దృశ్య, విద్యా విభాగం పురోగతి నివేదికను కూడా ఈ సంఘం పరిశీలించి కొన్ని సూచనలు చేసింది.

జాతీయ శ్రవ్య, దృశ్య విద్యా సంఘానికి ఒక సలహా స్థాయీ సంఘాన్ని నెలకొల్పాలని కూడా నిర్ణయించారు. ఆ స్థాయీ సంఘంలో ఏడుగురు సభ్యులుంటారు. మూడు నెలల కొకసారి ఆ సంఘం సమావేశ మవుతుంది.

.....

బన్సీలాల్‌పేట ఉప ఎన్నికలో ముగ్గురి పోటీ

సికింద్రాబాద్, జనవరి 12

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు బన్సీలాల్ పేట నియోజక వర్గంనుండి జనవరి 22 వ తేదీన ఉప ఎన్నిక జరుగుతుంది. ఆ రోజు ఉదయం 8 నుండి, సాయంత్ర 4 గంటలవరకూ పోలింగ్ జరుగుతుంది-

శ్రీ నరసింహారావు (కాం), సాంబమూర్తి (కమ్యూనిస్టు), కె. వెంకటేశం (సోషలిస్టు) పోటీ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

రిజిస్టరైన, కంట్రాక్టర్ల ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు తూ.మీరు, మెస్సర్స్ మహాబూబునగర్, కోస్గిరోడ్డు, మహాబూబునగరము జిల్లా కోరబడుచున్నవి. టెండర్లు, 17-2-59 సాయంత్రము 3-00 గంటలవరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగాగల మెదకు సర్కిల్ పి.డబ్లు.డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 లకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

వ. నెం॥	వివరములు	
1	కంటాక్టు పద్ధతి	పూర్తికంట్రాక్టు.
2	బయానాధనం మొత్తం	రు. 4450/-
3	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటి ధరావత్తు	రు. 4450/-
4	పని పూర్తిచేయవలసిన కాలపరిమితి	12 నెలలు:

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకం చేసిన అధికారి కార్యాలయములో 28-1-59 నుండి 14-2-59 వరకు ప్రతి ఒక సెట్టుధర అమ్మకమువున్నతోసహా రూ. 25-50 రొక్కంగా చెల్లించి ఆఫీసు పనిచేయు పరోజునైనా ఉదయం 11-00 గంటలనుండి సాయంత్రం 5-00 గంటలవరకు పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి.
మెదకు సర్కిల్ హెడ్‌క్వార్టర్స్ హైదరాబాదు.

ప్రకటన

సంక్రాంతి సందర్భంలో మీకు కావలసిన వస్తువుల్ని కొనడానికి

గన్‌ఫౌండ్రీ (హైదరాబాద్) లోని ప్రభుత్వ కుటీరపరిశ్రమల సేల్సుడిపోను సందర్శించండి

జనవరి 13, 14 తేదీలలో ప్రత్యేకంగా తెరవబడును.

నగరంలో త్యాగి కమిటీ సమావేశాలు

హైదరాబాద్, జన 12

పరిత్యక్త పన్నుల పరిపాలనా విచారణ సంఘం తన ద్విదిన సమావేశాన్ని నేడిక్కడ ప్రారంభించింది. ఈసంఘానికి శ్రీ నవాబ్ త్యాగి [ఎం. పి.] అధ్యక్షుడు, ఇతర సభ్యులు: ఆర్. పి. సిన్హా [ఎం. పి], వి. ఎం. గుప్తే, జి. పి. కపాడియా [భారత మర్చంట్స్ ఛేంబర్ అధ్యక్షుడు] కె. సుందర రాజన్ (కేంద్ర రివెన్యూ లోర్డు సభ్యుడు), ఎఫ్. హెచ్. వల్లీఖాయ్ [కార్యదర్శి].

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల ప్రిన్సిపాల్ జనరల్ శివగేర్ యీవేళ కమిటీ ముందు హాజరయ్యారు. ప్రొ॥ కాల్డర్ తదితరుల అభిప్రాయాలను యీ కమిటీ గత నెలలో ఢిల్లీలో స్వీకరించింది.

నేడి కమిటిముందు సాక్ష్యమిచ్చిన వారిలో ఆంధ్రప్రదేశ్ గ్రెయిన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇంకమ్‌టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యుడు కె. ఎల్. పాల్షే ఇండియన్ ఛేంబరాఫ్ కామర్స్ - గుంటూరు కార్యకర్తలు ఉన్నారు. రేపు రాష్ట్ర ఇన్‌కంటాక్స్ కమిషనర్ శ్రీ రణదివే తన సాక్ష్యం ఇస్తారు.

రేపటి సమావేశానికి కేంద్ర రివెన్యూ పౌరవ్యవహారాల మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా హాజరౌతారు.

రేపురాత్రికి యీకమిటీ మద్రాసు వెళుతుంది.

పన్నులుచెల్లించగలశక్తిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యక్ష పన్నుల విధింపు అవకాశాలనుగురించి సిఫార్సులు చేయడానికి యీ త్యాగి కమిటీ ఏర్పాటు అయింది. పన్నుల వసూలు వ్యవహారాల నిర్వహణను గూర్చి పన్నులకట్టేవారికి కష్టం లేకుండాను పన్నులు ఎగవేత సంభవించకుండాను వీరిసిఫార్సులు ఉండాలని ఆదేశించబడింది.

మార్చి 31 నాటికి త్యాగి కమిటి నివేదిక కేంద్ర ప్రభుత్వానికి అందజేయ బడగలదు-

.....

ప్రముఖకవులుపాల్గొన్న కవి సమ్మేళనం

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు

హైదరాబాద్, జన 12

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రథమ వార్షికోత్సవాల సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలోని అకాడమి కార్యాలయంవద్ద నేటి సాయింత్రం 6 గంటలకు కవి సమ్మేళనం జరిగింది. అకాడమి అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, శ్రీమతి రాయప్రోలు జానకీదేవి గారల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమయింది.

రాష్ట్ర ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, (ఎం-ఎల్-సి), శ్రీ పెనుమత్స సత్యనారాయణరాజు, శ్రీ కాటూరు వెంకటేశ్వరరావు, శ్రీ జాషువా, అభ్యుదయకవి శ్రీశ్రీ, సరస్వతీపుత్రి శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు,

సి. పి. డబ్ల్యు. డి.
నాగపూర్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగపూర్ సెంట్రల్ డివిజన్ సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్ వారు భారతాధ్యక్షునితరపున, నిజామాబాద్‌లో గల హెచ్. పి. ఓ. భవనము విస్తరించుటకు రు. 71400/- అంచనావిలువపై సి. పి. డబ్ల్యు. డి. వారు అంగీకరించి అర్హులైన కంట్రాక్టర్లు మరియు స్టేట్ పి. డబ్ల్యు. డి. యొక్క జాబితాలో గల వారు మరియు ఎమ్. ఇ. ఎస్. రైల్వే యొక్క కంట్రాక్టర్లనుండి 22-1-59 సా॥ 3-0 గం॥ వరకు అందునట్లు, సీల్డుబిడ్ టెండర్లు కోరబడుచున్నవి. అదేరోజు సా॥ 3-30 గం॥ టెండర్లు తెరువబడును. కోరబడిన డిపాజిట్ పైకము రు. 1785/- పెర్మనెంటు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి, చలాన్ రసీదును టెండరుతో జతపరచవలెను. నిబంధనలు, టెండరుఫారములు పై కార్యాలయమునుండి శనివారము రోజు సా॥ 1-30 వరకు మరియు మామూలు పనిచేయు రోజులలో సా॥ 5-0 గం॥ వరకు రు. 5/- (వాపసు ఇవ్వబడవు) చెల్లించే యెడల 20-1-59 తేదీ వరకు పొందవచ్చును. పై విధముగా కోరబడిన డిపాజిట్ చెల్లించనట్టి టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

DA-918 (42)

వ్యభిచార నిర్మూలన సంఘ రాష్ట్రశాఖ

శ్రీమతి జ్ఞానకుమారి హెడా కన్వీనర్‌గా ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 12

గత 40 సంవత్సరాలుగా వ్యభిచార వృత్తి నిర్మూలనకు కృషిచేస్తున్న భారత నైతిక ఆరోగ్య సంఘ రాష్ట్రశాఖ నేడిక్కడ జరిగిన సంఘసేవకుల సమావేశంలో ఏర్పాటు చేయబడింది. సభ్యత్వాన్ని చేర్పించి సంఘాన్ని పటిష్ఠం చేయడానికి ఒక ఆర్గనైజర్‌ను నియమించే అధికారం కన్వీనర్‌గా ఎన్నుకోబడిన శ్రీమతి జ్ఞానకుమారి హెడాకు యివ్వబడింది.

భారత నైతిక ఆరోగ్య సంఘ అధ్యక్షురాలు శ్రీమతి సుశీలా నయ్యర్ యీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఆమె సంఘ ఆశయ లక్ష్యాల్ని వివరించి స్త్రీలలో వ్యభిచారాన్ని నిర్మూలించడానికి ప్రజా సహకారాన్ని సమీకరించ వలసిన ఆవశ్యకతను పేర్కొన్నది-

వ్యభిచార నిర్మూలన కృషిలో నిమగ్నమైన సంస్థల కృషికి యీశాఖ సహకరిస్తుంది- వారాంతల రక్షణ, పునరుద్ధరణ కృషిలో ప్రభుత్వానికి సహకరిస్తూ, సంస్కరించబడిన వారిని సమాజంలోకితీసుకొనేట్లుకృషి చేస్తుంది. శ్రీ బోయి భీమన్న, శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి, శ్రీ శివశంకరస్వామి, శ్రీ రాయప్రోలు సుబ్బారావు, శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి గౌరీ నాగేశ్వరి, అష్టావధాని బాలబ్రహ్మచారిగారలుతమరచనలనువినిపించారు.

కవులందరికీ శ్రీ గోపాలరెడ్డి పూలమాలలు వేశారు- శ్రీ బాల బ్రహ్మచారికి అర్ధనూట పదహార్లు బహుకరించబడినవి. శ్రీ శ్రీ కేవలం కవి మాత్రమేగాక ఉద్యమంఅని అధ్యక్షత వహించిన గోపాలరెడ్డి అన్నారు

ఈ ఉత్సవానికి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పట్టాభి రామారావు ప్రభృతి మంత్రులు, శ్రీ కంచా భీమశంకరం ప్రభృతి న్యాయమూర్తులు, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రభృతి కవులు, శ్రీమతి చోడగం అమ్మన్న రాజా ప్రభృతి ఎం ఎల్. ఏ. లు తదితర అధికార, అనధికార ప్రముఖులు అనేకులు హాజరైనారు. ఆంధ్రప్రదేశ్ అంతటినుండి సుమారు 200 మంది కవులు వచ్చారు-

అకాడమి కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ఆలిండియా రేడియోవారు రికార్డుచేశారు. ఫిల్ము కూడ తీయబడింది.

వెండి, బంగారు ధరలు

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు. జనవరి 12

బంగారం	114-8-0
ఆభరణ పుత్తడి	114-12-0
సవరను	78-0-0
వెండి100 తు.	192-8-0
చిల్లర తు 1 కి	1-15-8

సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణ చిత్రము.

రేపు సా॥ 3.15 నుండి విడుదల

అసమాన వినోద చిత్రమును వెండితెరపై చూచి ఆనందించండి: మిమ్ముల కడుపుబ్బ నవ్వించు హాస్యరస చిత్రము.

కె. ఎస్. ఫిల్మ్స్

చల్‌తి కా నామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, అనూప్‌కుమార్, వీణా, కె. ఎన్. సింగ్, సజ్జన్ ఎస్. ఎస్. బెనర్జి, హెలెన్, కక్కూ.

దర్శకత్వం: సత్యన్‌బోస్. సంగీతం: ఎస్. డి. బర్మన్. లిరిక్స్: మజ్రూసుల్తాన్‌పురి.

ఒకే పర్యాయము:

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రేపటి నుండి 3 ఆటలు; 3-15. 6-15. 9-30 గం॥

విజయ విడుదల.

(Trupix)

నేడే 2-45 గంటలకు విడుదల

రాజశ్రీ వారి

'సతీ అనసూయ'

(తెలుగు)

తా॥ అంజలి, జమున, గుమ్మడి & రేలంగి.

రీగల్ టాకీస్- ఖైరతాబాద్.

నేడు 3 ఆటలు: 2-45, 6-0 & 9-30 గం॥

రాజశ్రీ విడుదల.

(Cima)

ఆహ్వానము

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో
మెయిన్ గేటుకు ఎదురుగానున్న మా స్టాలుకు దయచేసి
అధునాతన సమూనాలలో వివిధ రకముల అందమైన వస్త్రముల
ఎన్నుకొనుటకు మా ఆహ్వానమును అంగీకరించవలసినదిగా కోరుచున్నాం:

1. నైలాన్ జరీ చీరెలు.
2. పార్కస్కిన్స్.
3. క్రికెట్స్.
4. పర్టింగులు.

చాలా తక్కువ ధరకు లభించును.

త్వరలో వచ్చి మీకు నచ్చినవి ఎన్నుకోండి.

పన్నాలాల్ సిల్క్ మిల్స్

ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి-10.

ప్రదర్శనమునకు తూర్పుగేటు యెదుటగల
మా స్టాల్‌ను జ్ఞాపకముంచుకోండి.

(SABA)

త్వరలో ప్రారంభించబడుచున్నది

సుఖనివాస్

వెజిటేరియన్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
మేనేజిమెంటు వారు
తమ పోషకుల, అభిమానుల సౌకర్యార్థము అదే బిల్డింగ్‌లో
త్వరలో రెస్టారెంట్
ప్రారంభించుచున్నారని తెలుపుటకు సంతసించుచున్నారు.
తేదికై నిరీక్షించండి!

గ్రామ్స్: "సుఖనివాస్" ఫోన్: 74047.

స్నేహపూర్వక ఆదరణ...

మీ స్నేహితాన్ని బిరార్థముగా చేయటానికి ఒక అపూర్వమైన బహుమానం!

మంగారాం వారి,

జె.బి. గ్లూకోస్ బిస్కెట్లు



జె.బి.మంగారాం & కొ.,

గ్వాలియర్ — హైద్రాబాద్. ఎ.పి.

రేడియో సిలోన్ నుండి ప్రతి ఆదివారం ఉదయం 10-0 గంటలనుండి 10-45 వరకు,
జె. బి. మంగారాం "సంగీత ఖజానా"
మరియు
ఇండియన్ ఫిలిమ్ తాజాసంగీతం వినండి.

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం



-: తారాగణం :-

* సావిత్రి * నాగేశ్వరావు
* బేబిశశికళ * రేలంగి
* సూర్యకాంతం * కన్నాంబ
* వరలక్ష్మి * రంగారావు
* రమణమూర్తి * కుటుంబరావు
* డా॥ శివరామకృష్ణయ్య
* వంగర.

నిర్మాత: డి. మధుసూదనరావు. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.

ప్యాలెస్ & అజంతా

హైద్రాబాదు. సికింద్రాబాదు.

నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

రామా - పరంగల్.

నవయుగ విడుదల

[Trupix]

Edited PrintedandPublished by N. NarothamReddy MA for the Golkonda Publication Ltd at the